సంపాదకీయం
గురువారం 14 అక్టోబరు 2021

# అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్..

2022 సంవత్సరానికి గాను ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత ఆర్థిక వ్యవస్థ నిలుస్తుందని అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) సంస్థ ప్రకటించింది. ఈ మేరకు ప్రపంచ వ్యాప్తంగా దేశాల ఆర్థిక వ్యవస్థలు, అభివృద్ధి రేటుకు సంబంధించిన అంచనాలను ఐఎంఎఫ్ ప్రకటించింది. కరోనా మహమ్మారి కారణంగా ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ.. భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా పుంజుకుంటోందని పేర్కొంది. 2021 సంవత్సరానికి గానూ భారత్ జీడీపీ వృద్ధి రేటును 9.5 శాతంగా పేర్కొన్న ఐఎంఎఫ్.. 2022లో 8.5 శాతం వృద్ధి రేటును నమోదు చేస్తుందని పేర్కొంది. అంతేకాదు.. 2026-27 ఆర్థిక సంవత్సరం వరకు భారత ఆర్థిక వ్యవస్థ 6.1 శాతం చొప్పున వృద్ధి చెందుతూనే ఉంటుందని అంచనా వేసింది ఐఎంఎఫ్. ఇక ప్రపంచ జీడీపీని 5.9 శాతంగా ప్రకటించింది. అలాగే.. అగ్రరాజ్యం అమెరికా ఆర్థిక వృద్ధి రేటు 5.2 శాతం వరకు ఉండవచ్చునని అంచనా వేసింది.ఐఎంఎఫ్ చీఫ్ ఎకనమిస్ట్ గీతా గోపీనాథ్ మాట్లాడుతూ.. కరోనా సెకండ్ వేవ్‌తో భారత్ అత్యంత కఠిన పరిస్థితులను ఎదుర్కొందని అన్నారు. జూలైలో అత్యంత డౌన్‌గ్రేడ్ ఉన్నప్పటికీ జీడీపీ అంచనాలో ఇప్పటికైతే ఎలాంటి మార్పు చేయలేదని తెలిపారు. ఫైనాన్షియల్ మార్కెట్లో భారత్ ఆర్థిక వ్యవస్థ ఇప్పటికే అనేక సవాళ్లను ఎదుర్కొంది అని, వైరస్ ఇంకా పోలేదనే స్పృహతోనే ఇండియా నిర్ణయాలు చేపడుతోందని తెలిపారు. వ్యాక్సినేషన్ విషయంలో భారత్ మెరుగ్గా ఉందని కితాబిచ్చారు. ఇది కూడా దేశాభివృద్ధికి సహాయకారిగా నిలుస్తోందని గీతా గోపీనాథ్ పేర్కొన్నారు.ఇక ద్రవ్యోల్బణానికి సంబంధించి కీలక వ్యాఖ్యలు చేసింది ఐఎంఎఫ్. భారతదేశ రిటైల్ ద్రవ్యోల్బణం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 5.6 శాతం, 2022-23 ఆర్థిక సంవత్సరంలో 4.9 శాతంగా ఉంటుందని పేర్కొంది. కాగా, రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య విధాన కమిటీ సమావేశంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశ ద్రవ్యోల్బణం రేటును 5.3 శాతంగా అంచనా వేసింది. అలాగే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు అంచనాను ఆర్‌బిఐ 9.5 శాతంగా పేర్కొంది. అవే అంచనాలను ఐఎంఎఫ్ కొనసాగించింది.ఐఎంఎఫ్ 2021 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రపంచ వృద్ధి రేటు అంచనాను 10 బేసిస్ పాయింట్లు తగ్గించింది. అదే సమయంలో 2022 కోసం వృద్ధి రేటు అంచనాను 4.9 శాతంగా నిలుపుకుంది. ఐఎంఎఫ్ ప్రకారం.. ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రపంచ ఆర్థిక వృద్ధి రేటు 5.9 శాతంగా ఉంటుంది. అంతకు ముందు జూలైలో, ఇది ప్రపంచ వృద్ధి రేటు అంచనాను 6 శాతంగా పేర్కొంది.ఆర్థిక పునరుద్ధరణకు పెద్ద ఎత్తున వ్యాక్సినేషన్ ప్రక్రియ చేపట్టడం అవసరం అని అవసరమని ఐఎంఎఫ్ తెలిపింది. తక్కువ ఆదాయం కలిగిన పేద దేశ జనాభాలో 96 శాతం మంది ఇప్పటికీ వ్యాక్సిన్ అందుబాటులో లేదన్నారు. అత్యంత కీలకమైన విషయం ఏంటంటే.. 2021 చివరి నాటికి, ప్రతి దేశ జనాభాలో 40 శాతం మందికి టీకాలు వేయించాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొంది. 2022 మధ్య నాటికి, ప్రతి దేశ జనాభాలో 70 శాతం మందికి టీకాలు వేయడం చాలా ముఖ్యం అని పేర్కొన్నారు.

# శ్రీ శ్రీ సాయి సత్సంగ నిలయంలో ఘనంగా శరన్నవరాత్రుల ఉత్సవాలు

నెల్లూరు అక్టోబరు 13, (న్యూస్ పల్స్) నెల్లూరు జిల్లా, గూడూరు పట్టణంలో ని పటేల్ వీధిలోనీ శ్రీ సాయి సత్సంగ నిలయంలో వేలసియున్న దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు శోభాయమానంగా జరుగుతున్నాయి. ఆశ్వయుజ శుద్ధ సప్తమి ఎంతో విశిష్టమైన రోజు. అమ్మవారు జన్మించిన మూలా నక్షత్రం కావడంతో సరస్వతి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాలు జరిగే అన్ని రోజులలో ప్రత్యేకత సంతరించుకునేది కూడా మూల నక్షత్రంనాడే. ఆలయ నిర్వాహుకులు కోటా సునిల్ కుమార్ స్వామి ఆధ్వర్యంలో వేదపండితులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కోటా సునిల్ కుమార్ స్వామి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు చదువుల తల్లి సరస్వతీ అంటే అమితమైన ఇష్టమని పేర్కొన్నారు. అనుగ్రహం కోరిన వారికి నిర్మలమైన దరహాసంతో సద్విద్యను శ్రీ సరస్వతి దేవి ప్రసాదిస్తుంది.మూలా నక్షత్రంనుండి విజయదశమి వరకు పుణ్య దినాలుగా బావించి, దుర్గాదేవిని ఆరాధిస్తారు. భక్తుల అజ్ఞాన్ని ప్రారద్రోలి జ్ఞాన జ్యోతిని వెలిగించే జ్ఞాన ప్రదాయిని సరస్వతీదేవి. సరస్వతిదేవి విద్యాభ్యుదయ ప్రదాయకమని విశ్వాసం అని అయన తెలిపారు. ఈకార్యక్రమంలో కోటా సునిల్ కుమార్ స్వామి దంపతులు, కోటా ప్రకాశం స్వామి దంపతులు, వేదపండితులు, భక్తులు తదితరులు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతులకు అండగా ఉంటాం


## పేర్నాటి దంపతులు వెల్లడి

నెల్లూరుఅక్టోబరు 13, (న్యూస్ పల్స్) రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ రైతులకు నాణ్యమైన విత్తనాలు సబ్సిడీ రూపంలో ఇచ్చేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు ,ఆంధ్ర రాష్ట్రవిత్తనాభివృద్ధి సంస్థ ఛైర్ పర్సన్ పేర్నాటి సుస్మిత రెడ్డి ,శ్యామ్ ప్రసాద్ రెడ్డి దంపతులు పేర్కొన్నారు. హైదరాబాద్ లోని హక భవన్ నందు తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ కార్యాలయంలో 2 తెలుగు రాష్ట్రాల విత్తనాభివృద్ధి సంస్థలకు సంబంధించిన సమావేశము జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున పేర్నాటి దంపతులు పాల్గొన్నారు.ఈసమావేశం కేంద్ర విత్తనాభివృద్ధి సంస్థ జాయింట్ సెక్రటరీ డాక్టర్ ఎన్. విజయ లక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు.ఈసమావేశంలో ముఖ్యంగా 2రాష్ట్రాలకు సంబంధించి రైతులకు కేంద్రం నుంచి వస్తున్న సబ్సిడీ గురించి చర్చించారు.విత్తన ఉత్పత్తికి సంబంధించి ఆంధ్రరాష్ట్రంలో ఏవిధంగా పాలసీని ప్రవేశపెట్టపోతున్నాము అనే అంశాలు పై పేర్నాటి దంపతులు చర్చించారు.ఈ సందర్భంగా సుస్మిత రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 33 విత్తన నిల్వ , శుద్ది గోదాముల గురించి సమావేశంలో వివరించినట్లు తెలిపారు.జాతీయ సీడ్ ఎక్సపోర్టు గురించి జాయింట్ సెక్రటరీ వివరించినట్లు తెలిపారు.అదేవిధంగాఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రైతు భరోసా కేంద్రాలు ద్వారా రైతులకు విత్తనాలు అందజేస్తున్న విషయాలు సమావేశం దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు.ఎక్సపోర్టు కు సంబంధించిన 2 రాష్ట్రాలు వారుపడుతున్న ఇబ్బందులు గురించి జాయింట్ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అన్నారు.కొత్త రకం విత్తనాలకు సంబంధించి పూర్తిస్థాయిలో సబ్సిడీ ఇవ్వవలసిందిగా కోరడం జరిగిందని అన్నారు.విత్తనాభివృద్ధి కి సంబంధించి స్కిల్ లేబర్ అవసరం ఉంది కనుక, వాటి గురుంచి సమావేశం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సహాయముతో ఆంధ్ర రాష్ట్ర విత్తనాభివృద్ధికి సంబంధించిన వారిని ఎంపిక చేసుకోమని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి, విత్తనాభివృద్ధి సంస్థకు చెందిన 2 రాష్ట్రాల అధికారులు తదితరులు పాల్గున్నారు.

# ఎనిమిదేళ్ల బాలుడి దారుణ హత్య

చిత్తూరు అక్టోబరు 13, (న్యూస్ పల్స్) చిత్తూరు జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. 8 ఏళ్ల బాలుడు తేజసాయిరెడ్డి దారుణ హత్యకు గురయ్యాడు. అభం శుభం తెలియని చిన్నారిని పొట్టనబెట్టుకున్నారు. కె.వి పల్లి మండలం ఎగువ మేకల వారి పల్లికి చెందిన తేజసాయిరెడ్డి తల్లిదండ్రులు నాగిరెడ్డి, జ్యోతి ఉపాధి కోసం కువైట్ కి వెళ్లారు. అప్పటి నుంచి పీలేరులో ఉన్న పెద్దమ్మ ఇంట్లో ఉంటూ తేజేష్ స్కూలుకు వెళ్తున్నాడు. పండుగ సెలవుల కావడంతో.. అమ్మమ్మ పార్వతమ్మ ఇంటికి వెళ్లాడు. పండంటి పిల్లాడిపై ఎవరి కన్ను పడిందో ఏమో.. మంగళవారం కిడ్నాప్ చేశారు. బంధువులంతా వెతికినా బాలుడి ఆచూకీ లభించలేదు. తెల్లారి చూసేసరికి సమీపంలోని బొప్పాయి తోటలో తేజసాయిరెడ్డి శవమై కనిపించాడు. బాలుడ్ని గొంతు నులిమి చంపినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సమీప బంధువులే తేజసాయిరెడ్డిని హతమార్చి ఉంటారనేది కుటుంబ సభ్యుల ఆరోపణ.

# ఊరు కోసం ప్రాణదానం.. గొల్లభామగా మహిమలు



ఆత్మకూరు: సముద్రాన్ని తలపించేలా పేరుకు తగినట్టుగా ఉన్న 'అనంతసాగరం' చెరువును 1520వ సంవత్సరంలో శ్రీకృష్ణదేవరాయల మంత్రి తిమ్మరసుచే నిర్మించబడింది. అనంతరం కొంత కాలానికి ఆయన శిష్యుడు రాయసం కొండ మురసయ్య ఈ చెరువుకు కట్ట నిర్మిస్తుండగా ఓ చోట పెద్ద గండి పడింది. దీంతో గ్రామం నీట మునిగే పరిస్థితి నెలకొంది. గ్రామ పెద్దలు ఏం చేయాలో తెలియక దిక్కు తోచక తలలు పట్టుకున్నారు. ఆ సమయంలో మానవబలి ఇస్తే గండి పూడుతుందని ఆకాశవాణి పలికిందట. అదే సమయంలో గ్రామానికి చెందిన ఓ యాదవ మహిళ ధైర్యంగా ముందుకు వచ్చి ఆ గండిలో నిలబడింది. దీంతో వరద ప్రవాహం నిలిచిపోయిందని, ఆమె త్యాగానికి గుర్తుగా చెరువు కట్టపై శిలను ఏర్పాటు చేసి బలిదానమైన ఆమెకు గుర్తుగా గొల్లభామ శిలగా అప్పట్లో పెద్దలు నామకరణం చేసి పూజలు చేయడం ప్రారంభించారు. ఇప్పటికి గొల్లభామ విగ్రహం వద్ద స్థానికులు ఆది, మంగళవారాల్లో మొక్కులు తీర్చుకుంటూ ఉంటారు. ఈ క్రమంలో ఆ గొల్లభామ స్థంభం కింద గుప్త నిధులు ఉన్నాయంటూ పుకార్లు షికార్లు చేయడంతో 2003వ సంవత్సరంలో కొందరు జేసీబీ వంటి యంత్రాలతో తవ్వించేందుకు ప్రయత్నించగా గొల్లభామ శిల మహిమో, మంత్ర మహిమో కాని ఆ జేసీబీ ఆగిపోయి మరమ్మతులకు గురై నిలిచిపోయింది. ఎంత ప్రయత్నించినా నిధుల కోసం గుంత తీయలేని పరిస్థితి నెలకొంది. ఇంతలో తెల్లవారడంతో గ్రామస్తులు వారిని పోలిసులకు పట్టించారు. అప్పటి నుంచి గొల్లభామ మహిమ మరింత విస్తృతమై స్థానికులు మరింత భక్తిప్రపత్తులతో పూజలు నిర్వహిస్తున్నారు.

# లక్ష కోట్లతో గతి శక్తి

న్యూఢిల్లీ, అక్టోబరు 13, (న్యూస్ పల్స్)కనెక్టివిటీపరమైన మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన గతి శక్తి?నేషనల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మాస్టర్ ప్లాన్ (ఎన్ఐఎంపీ)ని ప్రధాని నరేంద్ర మోడీ ఆవిష్కరించారు. భారత వర్తక ప్రోత్సాహక సంస్థ కోసం నిర్మించిన నూతన ఎగ్జిబిషన్ కాంప్లెక్స్?లను సైతం ప్రధాని మోడీ బుధవారం ప్రారంభించారు. రూ. 100 లక్షల కోట్లతో ప్రతిష్ఠాత్మకంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. మౌలిక రంగాన్ని సమూలంగా మార్పు చేసి, అన్ని శాఖల మధ్య సమన్వయంతో ఈ గతిశక్తి కార్యక్రమాన్ని రూపొందించేలా కేంద్ర ప్రభుత్వం ప్లాన్ చేసింది. మౌలిక వసతులను సమూలంగా మార్చే శక్తి ఈ కార్యక్రమానికి ఉన్నట్లు కేంద్రం నమ్ముతోంది. పరిశ్రమల్లో ఉత్పాదకత పెరిగేందుకు, స్థానిక తయారీదారులకు తోడ్పాటు అందించేందుకు, పరిశ్రమలో పోటీతత్వం పెంచేందుకు అలాగే భవిష్యత్తులో మరిన్ని ఆర్థిక మండళ్లను తీర్చిదిద్దేందుకు ఇది ఉపయోగపడనుంది. ఇన్‌ఫ్రా కనెక్టివిటీ ప్రాజెక్టుల సమన్వయం కోసం 16 శాఖలు 2024?25 నాటికి పూర్తయ్యే ప్రాజెక్టుల వివరాలను గతిశక్తి డిజిటల్ ప్లాట్‌ఫాంలో అందుబాటులో ఉంచుతాయి.అనుమతుల్లో జాప్యాన్ని నివారించి మౌలిక వసతుల నిర్మాణాన్ని సంపూర్ణంగా, వేగంగా కొనసాగించడానికి గతిశక్తి కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు కేంద్రం పేర్కొంది. ఆగస్టులో స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధాని మోదీ.. గతిశక్తిపై ప్రకటన చేశారు.గతిశక్తితో పాటు భారత వర్తక ప్రోత్సాహక సంస్థ కోసం నిర్మించిన నూతన ఎగ్జిబిషన్ కాంప్లెక్స్?లను సైతం మోదీ ప్రారంభించారు. అంతకుముందు.. ఢిల్లీలోని ప్రగతి మైదాన్?లో నూతన ఎగ్జిబిషన్ కాంప్లెక్స్? నమూనాను సమీక్షించారు ప్రధాని మోడీ.వీటిలో హై రిజల్యూషన్‌తో ఉపగ్రహ చిత్రాలు, మౌలిక సదుపాయాలు, స్థలం, లాజిస్టిక్స్, పాలనాపరమైన సరిహద్దులు మొదలైనవి ఉంటాయి.

## ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితి..అప్పుల చిట్టా :ఉండవల్లి

విజయవాడ అక్టోబర్ 13 ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితి..అప్పుల చిట్టాను మాజీ ఎంపి ఉండవల్లి అరుణ్ కుమార్ విడుదల చేసారు.కార్పొరేషన్లను తాకట్టు పెట్టి తెచ్చిన అప్పు ,1,21,203కోట్లువైకాపా ప్రభుత్వం తెచ్చిన అప్పు ,71,760కోట్లుకేంద్ర ప్రభుత్వం దగ్గర చేసిన అప్పు ,20వేలకోట్లుఎఫ్.ఆర్.బి.ఎమ్ పద్ధతిలో తెచ్చిన అప్పు ,3.5లక్షలకోట్లుతెదేపా నుండి వైకాపా కు వచ్చిన అప్పు,90,000కోట్లుమొత్తం ఏపీ మీద వున్న అప్పు ,6,00,000కోట్లు, దీనికి వడ్డీ ఏడాదికి ,42,000కోట్లురాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షన్లు తీసుకునే వారికి గత ప్రస్తుత ప్రభుత్వాల బాకీ,20,000కోట్లుచంద్రబాబు గారి ప్రభుత్వం గుత్తేదారులకు పెట్టిన బాకీ ,25,000కోట్లువైకాపా ప్రభుత్వం ఇప్పటివరకు గుత్తేదారులకు బాకీ ఉన్న మొత్తం ,45,000కోట్లుతి దయనీయ పరిస్థితి మధ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కొట్టుమిట్టాడుతుందని పేర్కొన్నారు.



# టీడీపీలో చేరికలు

అనంతపురం అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణంలో వైఎస్సార్సీపీ బీసీ సెల్ మండలం కన్వీనర్ సీనియర్ నాయకుడు మధు రాజును టిడిపి పార్టీ లోకి జెసి ప్రభాకర్ రెడ్డి ఆహ్వానించారు. వైసీపీ ప్రభుత్వం ఇంకా రెండున్నర సంవత్సరాలు ఉన్న వైసీపీ నుంచి జేసీ ప్రభాకర్ రెడ్డి గారి సమక్షంలో యాడికి మండల బీసీ సెల్ నాయకులు టీడీపీలో చేరారు.యాడికి మండల వైసీపీ బీసీ సెల్ నాయకులు నాగ శేఖర్, మధు రాజు, చంద్ర, రామాంజి, రమణ, భాస్కర్, జనార్ధన్ ఆధ్వర్యంలో తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి సమక్షంలో దాదాపు 300 మంది వైసిపి కార్యకర్తలు, అభిమానులు, మరియు ప్రజలు చేరారు. బీసీ సెల్ నాయకులు నాగశేఖర్ , మధురాజు మాట్లాడుతూ సమయంలో ఆయన 11 సంవత్సరాల నుంచి అంటే అంతకుముందు రాజశేఖర్ రెడ్డి గారు పాదయాత్ర నుంచి వైఎస్ కుటుంబానికి వీరాభిమానిగా ఆ కుటుంభం వెంటే నడిచాము. వైఎస్ మరణానంతరం వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు పార్లమెంట్ కు రాజీనామా చేసి కాంగ్రెస్ కి రాజీనామా చేస్తే మేము ఆయన వెంటే నడిచాము. ఇప్పుడు వైసీపీలో ఉన్న వాళ్ళంతా జెసి ఇంట్లో అన్నం తిన్న వాళ్ళే అని అన్నారు. వైసీపీ కోసం 11 సంవత్సరాలు అహర్నిషలు కష్టపడి పనిచేస్తే ఇవాళ కేతిరెడ్డి పెద్దారెడ్డి గారు మమ్మల్ని పక్కన పెట్టి కొత్తగా వచ్చిన వాళ్ళకి విలువ ఇచ్చి మమ్మల్ని అణగతొక్కారని వాపోయారు. తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ టీడీపీ లో అందరికీ ప్రాముఖ్యత ఇస్తామని... మమ్మల్ని నమ్మి టీడీపీ పార్టీలోకి వచ్చారని తప్పకుండా అధికారంలోకి తెచ్చుకుందామని అన్నారు. మీకు తగిన న్యాయం చేస్తామని భరోసా కల్పించారు.

# మంత్రి విస్తరణకు కసరత్తులు

విజయవాడ, అక్టోబు 13, (న్యూస్ పల్స్)జగన్ మంత్రి వర్గ విస్తరణపై చాలా కసరత్తులు చేస్తున్నారు. ముఖ్యమైన నేతలతో మనసులో భావాలను పంచుకుంటున్నారు. ఏపీలో త్వరలో మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశాలున్నాయి. నిజానికి దసరాకు మంత్రి వర్గ విస్తరణ చేయాలనుకున్నప్పటికీ బద్వేల్ ఉప ఎన్నిక రావడంతో మంత్రి వర్గ విస్తరణను సంక్రాంతికి వాయిదా వేశారు. ఈసారి జగన్ పూర్తి స్థాయిలో మంత్రి వర్గ విస్తరణ చేపట్టనున్నారు. వంద శాతం కొత్తవారికి అవకాశం కల్పించనున్నారు.పరిస్థితుల్లో తాను మంత్రి పదవిలోకి తీసుకోవాల్సిన జాబితాను జగన్ ఇప్పటికే సిద్ధం చేసుకున్నారని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. సామాజికవర్గాలను పరిగణనలోకి తీసుకోవడమే కాకుండా, క్లీన్ ఇమేజ్ ఉన్నవారికే అవకాశం ఇవ్వనున్నారని తెలిసింది. ఇప్పటి వరకూ కొందరి పేర్లను మంత్రివర్గంలోకి తీసుకోవాలని భావించినా వారిపై కొన్ని కేసులు ఉండటం, అవినీతి ఆరోపణలు రావడంతో వారిని పక్కన పెట్టాలని జగన్ నిర్ణయించారుఇప్పటికే తన మంత్రి వర్గంలో ఉన్న గుమ్మనూరి జయరాం, ఆదిమూలపు సురేష్ వంటి వారిపై అవినీతి ఆరోపణలు వచ్చాయి. సురేష్ ఆదాయానికి మించిన ఆస్తులున్నాయని సీబీఐ కేసు కూడా నమోదు చేసింది. అయితే ఇప్పుడు వచ్చేది ఎన్నికల టీం కాబట్టి క్లీన్ ఇమేజ్ ఉన్నవారికే అవకాశం ఇస్తారంటున్నారు. ఇందులో భాగంగా జిల్లాల నుంచి నివేదికలు తెప్పించుకుంటున్నారు. ఇంటలిజెన్స్ నివేదికల ఆధారంగా ఎవరిపై ఆరోపణలున్నాయన్నది తెలుసుకుని తర్వాత జాబితాను ఖరారు చేస్తారంటున్నారు.తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు ఈసారి ఎక్కువ మంత్రి పదవులు దక్కే అవకాశాలున్నాయని చెబుతున్నారు. అక్కడ జనసేన బలంగా ఉండటంతో పాటు టీడీపీతో కలసి పోటీ చేస్తే ఎదుర్కొనే సత్తా ఉన్న నేతలకే ఇక్కడ మంత్రిగా బాధ్యతలను అప్పగిస్తారని చెబుతున్నారు. సామాజికవర్గం పరంగానే కాకుండా ఈ మంత్రివర్గంలో సమర్థతకే పెద్ద పీట వేయాలన్నది జగన్ నిర్ణయంగా ఉంది. మరి ఎవరికి మంత్రి పదవి వరిస్తుందనేది చూడాల్సి ఉం

# కోలగట్లకు బెర్తు ఖరారు

విజయనగరం, అక్టోబరు 13, (న్యూస్ పల్స్)స్తుతం ఆంధ్రప్రదేశ్ లో మంత్రివర్గ విస్తరణపైనే చర్చంతా జరుగుతుంది. బహుశ సంక్రాంతికి మంత్రి వర్గ విస్తరణ ఉండే అవకాశాలున్నాయంటున్నారు. దీంతో ఎంతోమంది మంత్రి పదవులపై ఆశలు పెంచు?న్నారు. ఉత్తరాంధ్రలో సీనియర్ నేతగా ఉన్న కోలగట్ల వీరభద్రస్వామి ఈసారి తనకు మంత్రి పదవి గ్యారంటీ అని నమ్మకం పెట్టుకున్నారు. అంతా సవ్యంగా జరిగితే ఆయనకే మంత్రి పదవి దక్కే అవకాశాలున్నాయి.కోలగట్ల వీరభద్రస్వామి పార్టీలో సీనియర్ నేత. దాదాపు మూడున్నర దశాబ్దాల నుంచి ఆయన రాజకీయాల్లో ఉన్నారు. పెనుమత్స సాంబశివరాజు వద్ద రాజకీయ ఓనమాలు దిద్దిన ఆయన పాలిటిక్స్ లో ఎదిగారు. 2004లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన ఆయన తొలిసారి ఎమ్మెల్యే అయ్యారు. వైసీపీ పెట్టిన వెంటనే విజయనగరం జిల్లాలో బొత్స సత్యనారాయణ కంటే ముందు పార్టీలో చేరి జగన్ కు అండగా నిలిచారు. 2014లో కోలగట్ల వీరభద్రస్వామి ఓటమి పాలయినా ఆయనను జగన్ ఎమ్మెల్సీ చేశారు.వైశ్య సామాజికవర్గానికి చెందిన కోలగట్ల వీరభద్రస్వామి గత ఎన్నికల్లో అశోక్ గజపతి రాజు కుటుంబాన్ని ఓడించి మరోసారి ఎమ్మెల్యే అయ్యారు. తొలిసారి మంత్రివర్గంలోనే ఆయనకు చోటు దక్కాల్సి ఉన్నా సామాజిక సమీకరణాల కారణంగా ఆయనకు దక్కలేదు. అదే సామాజికవర్గానికి చెందిన వెల్లంపల్లి శ్రీనివాస్ కు మంత్రి పదవి దక్కింది. ఈసారి మొత్తం మంత్రి వర్గాన్ని జగన్ మార్చేస్తారంటున్నారు. ఈ నేపథ్యంలో వైశ్య సామాజికవర్గానికి చెందిన ఎమ్మెల్యే అయిన తనకు మంత్రి పదవి దక్కుతుందని కోలగట్ల వీరభద్రస్వామి భావిస్తున్నారు.ఇద్దరే వైశ్య సామాజికవర్గం ఎమ్మెల్యేలు ఉన్నారు. కోలగట్ల వీరభద్రస్వామి, వెల్లంపల్లి శ్రీనివాస్ లు. వెల్లంపల్లి ప్రస్తుతం మంత్రిగా ఉన్నారు. గుంటూరు నుంచి టీడీపీ గుర్తు మీద గెలిచిన మద్దాలి గిరి అదే సామాజికవర్గమైనా ఆయనకు ఛాన్స్ లేదు. దీంతో జగన్ తనకు మంత్రి పదవి ఇస్తానని గతంలో ఒకసారి మాట ఇచ్చారని కోలగట్ల వీరభద్రస్వామి అంటున్నారు. తనకు ఇదే మంత్రి పదవికి చివరి అవకాశమని ఆయన భావిస్తున్నారు. కానీ తాను జగన్ వద్దకు వెళ్లి మంత్రి పదవి కోసం పైరవీ చేయనని, ఆయనంతట ఆయనే ఇస్తే తీసుకుంటానని చెబుతున్నారు. జగన్ మాట ఇచ్చారు కాబట్టి తప్పరని, తనకు మంత్రి పదవి గ్యారంటీ అని ఆయన గట్టిగా చెబుతున్నారు.

# ఇప్పుడే లోకల్..వోకల్

విజయవాడ, అక్టోబరు 13, (న్యూస్ పల్స్)రాష్ట్ర విభజన తర్వాత జరిగిన ఆగ్రహం ఇంకా ఏపీ ప్రజల్లో చల్లార లేదు. రాష్ట్రం విడిపోయినందున అన్ని విధాలుగా నష్టపోయామని ఏపీ ప్రజలు ఇప్పటికీ మదన పడుతుంటారు. అయితే ఇదే సమయంలో రాష్ట్ర విభజన జరిగిన మంటలు చల్లారకముందే ప్రాంతాల వారీగా మళ్లీ ఉద్యమాలు మొదలయ్యాయి. ఇది ఆందోళన కల్గించే అంశమే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కేవలం 13 జిల్లాల ఏపీగా మారింది. ఇప్పుడు మరోసారి ప్రాంతాల వారీగా ఉద్యమాలు మొదలవ్వడం ఏపీ రాజకీయాలను మరింత వేడెక్కించేలా చేసింది.చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు పదమూడు జిల్లాల ఏపీని అభివృద్ధి చేస్తామని చెప్పారు. అయితే అభివృద్ధి అంతా అమరావతికే పరిమితం చేశారన్న విమర్శలను ఎదుర్కొన్నారు. కనీసం హైకోర్టును కూడా కర్నూలులో పెట్టలేదు. అయితే జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు రాజధానుల ప్రతిపాదన తెచ్చారు. ఇది ప్రాంతాల మధ్య మరింత చిచ్చు రగిలించిందనే చెప్పాలి. అయితే మూడు ప్రాంతాలకు సమన్యాయం చేస్తున్నామని వైసీపీ చెప్పుకుంది.ఇక ఇటీవల టీడీపీ మాజీ ఎంపీ జేసీ ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు మరింత నష్టపర్చేవిగా ఉన్నాయి. తెలంగాణ ముఖ్యమంత్రిని కలిసి మరోసారి రాయల తెలంగాణను ప్రస్తావించడమేంటన్న ప్రశ్న తలెత్తుతోంది. ఇక చంద్రబాబు కూడా నేరుగా కాకుండా మూడు ప్రాంతాల్లో అభివృద్ధిపై అక్కడ పార్టీల చేత ఆందోళనలు చేయిస్తున్నారు. ప్రధానంగా సాగునీటి ప్రాజెక్టులకు అన్యాయం జరుగుతుందని, అభివృద్ధి జరగడం లేదని ప్రాంతాల వారీగా ఆందోళన చేయిస్తున్నారు.ఉత్తరాంధ్ర సమస్యలపైన అక్కడ నేతలతో ఉద్యమాలను చంద్రబాబు చేయిస్తున్నారు. అలాగే రాయలసీమ ప్రాంతంలో సాగునీటి ప్రాజెక్టులకు జగన్ అన్యాయం చేశారంటూ అక్కడి నేతల చేత సమావేశాలు, ధర్నాలు చేయిస్తున్నారు. ప్రకాశం టీడీపీ నేతల చేత వెలిగొండ ప్రాజెక్టు పై ఆందోళన చేయిస్తున్నారు. వీటన్నింటి వెనక చంద్రబాబు ఉన్నా ఆయన ఎక్కడా బయటపడటం లేదు. తాను ఒక ప్రాంతానికి చెందిన నేతను కాదని చెప్పుకునేందుకు చంద్రబాబు మౌనంగానే ఉంటున్నారు. అక్కడి నేతలచేత మాట్లాడిస్తూ ప్రాంతీయంగా బలపడేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇలా తమకు తెలియకుండానే ప్రాంతీయ ఉద్యమాలకు తెరలేపుతున్నారన్న విమర్శలు విన్పిస్తున్నాయి.

## శేషాచలంలో స్మగ్లర్లు వేట

తిరుపతి, అక్టోబరు 13, (న్యూస్ పల్స్)చిత్తూరు జిల్లా శేషాచలం అడవుల్లో స్మగ్లర్ల అలజడి మొదలైంది. లాక్ డౌన్ సమయంలో ప్రశాంతంగా ఉన్న అడవిపై మళ్లీ గొడ్డలి వేటు పడుతోంది. తమిళనాడు నుంచి ఎర్రచందనం స్మగ్లర్లు ఒక్కొక్కరిగా ఎంట్రీ ఇస్తున్నారు. స్మగ్లర్ల అడుగుల చప్పుడుతో ప్రశాంత శేషాచల ఫారెస్ట్ విలవిలలాడుతోంది. పచ్చని అడవిని నాశనం చేస్తున్నారు. విలువైన చెట్లను నరికేస్తున్నారు. కొందరి కాసుల కక్కుర్తి శేషాచల అడవికి శాపంగా మారింది. ఎర్రచందనం దుంగలను దర్జాగా బోర్డర్ దాటించేస్తున్నారు. రెండు దశాబ్ధాల కాలంగా జరుగుతున్న అక్రమ వ్యాపారమిది. ఇప్పటి వరకు లక్షల టన్నుల ఎర్రచందనం దేశం దాటిపోయింది. లక్షల కోట్ల రూపాయలు అక్రమార్కుల చేతుల్లోకి వెళ్లిపోయాయి. అటవీశాఖ, పోలీసులు ఎన్ని చర్యలు చేపట్టినా ఎర్రచందనం దొంగలు వెనక్కితగ్గడం లేదు. వేల మందిని అరెస్టు చేశారు. వందల సంఖ్యలో నేరస్తులను గుర్తించారు. తప్పనిసరి పరిస్థితుల్లో ఎన్ కౌంటర్లు కూడా జరిపారు. ఐనా ఈ అక్రమ దందా ఆగడంలేదు. అరెస్టయిన వారిలో 98శాతం మంది తమిళనాడు రాష్ట్రానికి చెందిన వారే ఉన్నారు. తమిళనాడులోని వేలూరు, తిరువణ్ణామలై, సేలం పరిసర ప్రాంతాల్లో ఎర్రచందనం చెట్లను నరికే కూలీలు దండిగా దొరుకుతున్నారు. కొన్ని గ్రామాలైతే దీనినే వృత్తిగా చేసుకున్నాయి. అందుకే స్మగ్లర్లు కూలీలను కొత్త అల్లుళ్లుగా చూసుకుంటున్నారు లాక్ డౌన్ శేషాచల అడవికి వరంగా మారింది. కానీ ఇప్పుడు లాక్ డౌన్ సడలింపులతో స్మగ్లర్లు మళ్లీ వేట మొదలుపెట్టేశారు. వారం రోజులుగా అడవుల్లోకి స్మగ్లర్లు వస్తున్నట్లు పోలీసులు సీసీ కెమెరాల ద్వారా గుర్తించారు. ఆదిలోనే ఎర్రచందనం దొంగలను అడ్డుకునేందుకు చర్యలు చేపట్టారు. స్మగ్లర్ల ఆటకట్టించడానికి టాస్క్ ఫోర్స్ పోలీసులు రంగంలోకి దిగారు. అడవిలోకి ఎంటర్ కావడానికి ఉన్న అన్నిమార్గాలపై నిఘా పెంచారు. అక్రమ రవాణాను అడ్డుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టారు. మరీ ఇప్పటికైనా ఎర్రచందనం దొంగలు వెనక్కి తగ్గుతారో లేదో చూడాలి.

## పేరుకు నిషేధం... వాడుక యదేచ్ఛం

విజయవాడ, అక్టోబరు 13, (న్యూస్ పల్స్)మార్కెట్‌లో ఏ వస్తువు కొని తీసుకువెళ్లాలన్నా పాలిథీన్ కవరే శరణ్యం. మనిషి జీవితంలో నిత్యావసర వస్తువుగా ప్లాస్టిక్ కవరు మారిపోయింది. కవర్ల వాడకం వలనే పర్యావరణానికి హానికరమే కాకుండా మూగజీవాలకు ప్రాణ సంకటంగా మారింది. ప్లాస్టిక్, పాలిథీన్ కవర్ల వాడకం నిషేధించినా పూర్తి స్థాయిలో అమలు కావడంలేదు. ఎక్కడా నిబంధనలు అమలు చేస్తున్న దాఖలాలు లేవు. అధికారులు మాత్రం గుర్తుకు వచ్చినప్పుడు దాడులు చేసి మమ అనిపిస్తున్నారు. కనీసం అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టింది లేదు. జిల్లా యంత్రాంగం ఆ దిశగా ఆలోచన చేసి నిర్మూలనకు ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు కృషి చేయాల్సిన అవశ్యకత ఎంతో ఉంది.స్పీడ్‌యుగంలో కనీసం వీటిని పట్టించుకునే పరిస్థితులు లేవు. పాలిథీన్ సంచులను నిషేధించామని అధికారులు చెబుతున్నా ఆచరణలో మాత్రం అది సాధ్యం కావడంలేదు. వాటివల్ల కలుగుతున్న అనర్థాలు దీర్ఘకాలం పాటు వేధిస్తున్నాయి.ఇంట్లోని చెత్తాచెదారమంతా పోగేసి ప్లాస్టిక్ కవరులో ఉంచి బయటపారేస్తాం. మనం తెలిసి చేసినా, తెలియక చేసినా ఈ చిన్న పొరపాటు మూగజీవాల పాలిట ప్రాణసంకటంగా మారుతోంది. రోడ్డుపై పారవేసిన ప్లాస్టిక్ కవర్లను తిన్న పశువులు రోగాల బారిన పడి మృత్యువాత పడుతున్నాయి. ప్లాస్టిక్ కవర్లు వినియోగించుకున్నాక నిర్లక్ష్యంగా వాటిని రోడ్లపై విసిరేస్తుంటారు. అవి కాస్తా కాలువలు, డ్రెయినేజీల్లోకి చేరి నీటి ప్రవాహానికి ఆటంకంగా మారుతున్నాయి. మురుగు పారకుండా అడ్డుపడుతున్నాయి. చాలా ప్రాంతాల్లో వర్షాకాలంలో నీరు రోడ్లపైకి చేరడానికి, లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురికావడానికి ప్రధాన కారణాలుగా ఉంటున్నాయి. కవర్ల వినియోగం అనంతరం జనసంచారం లేని ప్రాంతంలో వాటిని కాల్చి వేస్తే మంచిది. పాలిథీన్ కవర్ల వినియోగం వలన మూగజీవాలకే కాదు మనుషులకు కూడా ప్రాణాపాయం ఉందని వైద్యులు తెలుపుతున్నారు. కవర్లల్లో పండ్లు, కూరగాయలతో పాటు వేడివేడి టీ, కర్రీలు తీసుకువెళ్ళటం ఆరోగ్యానికి హానికరమని పర్యావరణవేత్తలు తేల్చిచెప్పారు. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని వైద్యులు పేర్కొంటున్నారు.ప్లాస్టిక్ సంచుల స్థానంలో కాగితం, బట్ట, నార సంచులను వినియోగిస్తే పర్యావరణంతో పాటు ప్రజలను కాపాడవచ్చు. ప్లాస్టిక్ కవర్ల వల్ల జరిగే అనర్థాలను అధికారులు విస్తృతంగా ప్రచారం చేయాలి. ఫలితంగా కొందరిలోనైనా మార్పు తేవచ్చు. సరుకుల దుకాణాల్లో ప్లాస్టిక్ కవర్లను నిషేధించడం వలన కాగితం సంచులకు ప్రాధాన్యత కలుగుతుంది.

## ప్రత్యక్ష పోరాటానికి టీడీపీ

విజయవాడ, అక్టోబర 13, (న్యూస్ పల్స్)రాజకీయాల్లో ప్రత్యర్థిని కాపాడేవారు శత్రువులే. కానీ ఎంతకాలం ఓపిక పట్టగలరు. ఇక రాజకీయ ప్రయోజనాల కోసం వ్యతిరేకించక తప్పదు. ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ, బీజేపీ మధ్య ఇలాంటి పరిస్థితి కనపడుతుంది. ఏపీలో అధికార, విపక్ష పార్టీలు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి అన్ని అంశాల్లో మద్దతు పలుకుతూ వస్తున్నాయి. ఇది మంచి పరిణామం కాదని మేధావులు సయితం చె?బుతున్నా రాష్ట్ర ప్రయోజనాల కోసమంటూ దాటవేస్తూ చంద్రబాబు, జగన్ లు బీజేపీకి మద్దతుగా నిలుస్తున్నారు.తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు మాత్రం గత రెండున్నరేళ్ల నుంచి బీజేపీని ఎక్కడా కార్నర్ చేయలేదు. పైగా కొన్ని విషయాల్లో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వానికి బహిరంగంగా మద్దతు పలికారు. కరోనా సమయంలోనూ కేంద్ర ప్రభుత్వాన్ని ఒక్క మాట అనలేదు. రాష్ట్ర ప్రభుత్వంపై విరుచుకుపడిన చంద్రబాబు కరోనా సెకండ్ వేవ్ లో కేంద్ర ప్రభుత్వం విఫలమయినా పట్టించుకోలేదు.ఇక విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ విషయంలోనూ చంద్రబాబు కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేసే సాహసాన్ని చేయలేదు. అయితే ఇటీవల కాలంలో ఆయన ధోరణి మారిందని చెప్పాలి. వచ్చే ఎన్నికల్లో వైసీపీని ఎదుర్కొనాలంటే ఇటు జనసేనతో పాటు అటు వామపక్షాలను కూడా కలుపుకుని పోవాల్సి ఉంటుంది. అందుకే చంద్రబాబు స్లోగా బీజేపీని టార్గెట్ చేయాలని నిర్ణయించారు. జగన్ తో సత్సంబంధాలు నెరుపుతూ తనను ఇరకాటంలో పెడుతున్న బీజేపీతో కలవడం సాధ్యం కాదని ఆయనకు అర్థమయింది.అందుకే ముందుగా టీడీపీ నేతల చేత బీజేపీ వ్యతిరేక వ్యాఖ్యలు చేయిస్తున్నారు. పెట్రోలు, డీజిల్ ధరల పెంపుతో పాటు, వ్యవసాయ మోటార్లకు విద్యుత్ మీటర్లు బిగించడం, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ, వ్యవసాయ చట్టాలు వంటి అంశాలపై త్వరలో టీడీపీ ప్రత్యక్ష పోరాటాలకు దిగే అవకాశాలున్నాయి. మోదీ ఇమేజ్ కూడా తగ్గుముఖం పడుతుండటంతో త్వరలో బీజేపీ వ్యతిరేక పోరాట కార్యక్రమాలపై చంద్రబాబు కార్యాచరణను ప్రకటించే అవకాశముంది.

## సర్కారీ వైద్యానికి ప్రైవేట్ పరీక్షలు

అనంతపురం, అక్టోబరు 13, (న్యూస్ పల్స్)రాష్ట్రంలో డెంగీ, మలేరియా, టైఫాయిడ్ లాంటి ప్రమాదకర జ్వరాలు విజృంభిస్తున్న ప్రస్తుత తరుణంలో వైద్యం తలకు మించిన భారం అవుతోంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సరైన వైద్యం అందక వారు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించాల్సి వస్తోంది. అక్కడ వారు వేలు, లక్షల్లో బిల్లులు కట్టలేక అప్పుల పాలవుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పేద రోగుల పరిస్థితి ఇలానే ఉంది. పీహెచ్‌సీల్లో వైద్య పరీక్షల బాధ్యతను చంద్రబాబు ప్రభుత్వం ఓ ప్రైవేట్ సంస్థకు అప్పగించింది. ఆ సంస్థ నిర్లక్ష్యం ప్రైవేట్ ఆస్పత్రులకు వరంగా మారింది. ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రతి మూడు ఇళ్లకు ఒక ఇంటిలో జ్వర పీడితులు ఉన్నారని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి.పేదలకు అందుబాటులో ఉండాల్సిన పీహెచ్‌సీల్లో కనీస వైద్య పరీక్షలు సకాలంలో చేయకపోవడం, డాక్టర్లు అందుబాటులో ఉండకపోవడం వంటి సమస్యలు వారిని వేధిస్తున్నాయి. సాధారణ వైరల్ జ్వరమొచ్చినా విధిలేని పరిస్థితిలో ప్రైవేట్ ఆస్పత్రులనే ఆశ్రయించాల్సి వస్తోంది. రకరకాల పరీక్షలతో ప్రైవేటు ఆస్పత్రులు పేదల నుంచి వేలకు వేలు వసూలు చేస్తున్నాయి. మూడు రోజుల్లో తగ్గిపోయే సాధారణ జ్వరానికి కూడా మూడు వేల రూపాయల పైనే గుంజుతున్నారు. గడిచిన రెండు వారాల్లో రాష్ట్రవ్యాప్తంగా 40 లక్షల నుంచి 60 లక్షల మందికిపైనే వైరల్ జ్వరాల బారిన పడినట్టు ప్రభుత్వ అంచనా. వీరిలో చిన్నారులే అధికంగా ఉన్నారు. సీజన్ మారినప్పుడు వచ్చే ఈ జ్వరాలు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ ఆస్పత్రులు, డయాగ్నస్టిక్స్ కేంద్రాలకు మనీ సీజన్‌గా మారిందని విమర్శలు వినిపిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 1,157 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలున్నాయి. ఒక్కో పీహెచ్‌సీకి తాజా సీజనల్ వ్యాధుల దృష్ట్యా రోజూ 80 నుంచి వంద మంది రోగులు వస్తున్నారు. కానీ కొన్ని వైద్య పరీక్షలు ఇక్కడ జరగకపోవడం, మధ్యాహ్నం 2 గంటల తర్వాత డాక్టర్లు అందుబాటులో లేకపోవడంతో పేదలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అంతేగాక రెండు వందలకుపైగా పీహెచ్‌సీల్లో డాక్టర్లు లేకపోవడం కూడా ప్రైవేట్ ఆస్పత్రులకు కలసివస్తోంది. పీహెచ్‌సీల్లోని వైద్య పరీక్షల్లో డెంగికి సంబంధించి రాపిడ్ టెస్ట్‌కిట్‌ను మెడాల్ సంస్థకు అప్పగించారు. కేంద్ర మార్గదర్శకాల ప్రకారం ఈ టెస్టు పీహెచ్‌సీలోనే చేయాలి. రక్త నమూనా తీసుకున్న అరగంటలో రిపోర్టు ఇవ్వాలి. కానీ మెడాల్ సంస్థ పీహెచ్‌సీలో ల్యాబొరేటరీ ఏర్పాటు చేయకపోవడంతో రక్తనమూనాలను వేరే చోటకు తీసుకెళ్లి రెండుమూడు రోజుల తర్వాత రిపోర్టు ఇస్తున్నారు. బాధితుడికి జ్వర తీవ్రత పెరిగితే ప్రైవేటు ఆస్పత్రికి వెళ్లాల్సి వస్తోంది. ఇలా ప్రధానమైన 7 రకాల పరీక్షలు మెడాల్ సంస్థకు ఇవ్వడం, ఆ సంస్థ మూడు రోజులకు గానీ రిపోర్టులు ఇవ్వకపోవడం వల్ల రోగులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అంతేకాదు గర్భిణుల విషయంలో అరగంటలో రిపోర్టు ఇవ్వగలిగే ఆర్‌పీఆర్ టెస్ట్‌కు కూడా ఆ ప్రైవేట్ సంస్థ మూడు రోజుల తర్వాత రిపోర్టు ఇస్తోంది. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో అప్పోసొప్పో చేసైనా ప్రాణాలు నిలబెట్టుకోవాలని పేదలు కూడా ప్రైవేటు ఆస్పత్రుల బాట పడుతున్నారు.

## అక్రమార్కులకు వరంగా బల్క్ బుకింగ్

విశాఖపట్టణం, అక్టోబరు 13, (న్యూస్ పల్స్)ప్రభుత్వమిచ్చిన ఇసుక 'బల్క్ బుకింగ్' వెసులుబాటు కొందరు అక్రమార్కులకు వరంగా మారింది. ఎక్కువ మొత్తంలో బుక్ చేయటం దాన్ని పక్కదారి పట్టించటం సొమ్ము చేసుకోవటంలో అక్రమార్కులు ఆరితేరిపోయారు. ఇసుకకు ఉన్న డిమాండ్ ను అదునుగా చేసుకుని అడ్డదారుల్లో సొమ్ము చేసుకుంటున్న ఘనుల ఆట కట్టించారు పోలీసులు. విశాఖ మహానగరంలో పెద్ద ఎత్తున నిర్మాణాలు సాగుతుంటాయి. రియల్ ఎస్టేట్ తో పాటుగా గృహ నిర్మాణాలు నిరంతరం సాగుతూనే ఉంటాయి. దీంతో ఇసుకకు విపరీతమైన డిమాండ్ నెలకొంది. రకరకాల ఆరోపణలు కారణంతో ప్రభుత్వం ఇసుక సరఫరా విధానంలో సంస్కరణలు తీసుకువచ్చి సమూలమైన మార్పులు చేసింది. అందులో భాగంగా బల్క్ బుకింగ్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఒక వ్యక్తి ఒకేసారి అవసరమైన మొత్తం ఇసుకను బుక్ చేసుకునే సదుపాయాన్ని కల్పించింది. అయితే ప్రభుత్వం పెట్టిన బల్క్ బుకింగ్ ను ఆదాయ వనరుగా మార్చుకున్నారు కొందరు కేటుగాళ్లు. నకిలీ వర్క్ ఆర్డర్లు సృష్టిస్తున్నారు. ఒక అడ్రస్ పేరిట ఇసుక బుక్ చేయడం, మరో అడ్రస్ కు దానిని చేర వేయడం ద్వారా కొందరు మాయగాళ్లు లక్షలాది రూపాయలను అడ్డగోలుగా సంపాదిస్తున్నారు. చాలాకాలంగా సాగుతున్న ఈ దందాపై పోలీసులకు అనుమానం రావడంతో నిఘా పెట్టి పలు ముఠాల గుట్టు రట్టు చేసారు. పెందుర్తి, ఆగనంపూడి టోల్ గేటు వద్ద వేర్వేరుగా అక్రమంగా తరలిస్తున్న ఇసుకను పోలీసులు పట్టుకున్నారు. బుక్ చేసేటప్పుడు ఒక అడ్రాసు చెప్పి వందల కొద్ది టన్నుల ఇసుకను మరో చోటుకు తరలిస్తున్నారు. దీనికి జీవీఎంసీ కమిషర్, జేసీలు ఆన్ లైన్ లో ధృవీకరించినట్లు ఓ నకిలీ వర్క్ ఆర్డర్ ను పొందుపరిచారు. దీనిపై సదరు అధికారులను పోలీసులు విచారించగా మోసగాళ్ల బండారం బయటపడింది మరోవైపు ఇసుకకు ఉన్న డిమాండ్ ను సొమ్మే? చేసుకోవాలని రీచ్ ఇసుకలో సముద్రపు ఇసుక కలిపి విక్రయిస్తున్నారు. దీంతో నిర్మాణాలు బలహీనపడతాయి. ఈ క్రమంలో తిక్కవానిపాలెంలో సముద్రపు ఇసుక దిబ్బలను తవ్వుతుండగా ఆరు లారీలు స్వాధీనం పరుచుకోవడంతో పాటు పదిమందికి అరెస్ట్ చేసారు పోలీసులు. ప్రజల సౌలభ్యం కోసం ప్రభుత్వాలు ఎన్నో వెసులుబాట్లను సమకూరుస్తుంది. దాన్ని ఆసరాగా చేసుకొన్న కొందరు అక్రమార్కుల వల్ల సామాన్యులు అవస్తలు పడుతున్నారు. అందుబాటు ధరలో దొరకాల్సిన ఇసుకను ఎక్కువ రుసుము చెల్లించి కొనాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## నియంత్రణలు ఎక్కువ?వెలవెలపోతున్న వ్యాపారాలు




తిరుమల అక్టోబరు 13, (న్యూస్ పల్స్) తిరుమలలో తితిదే యాజమాన్యం నియంత్రణలు జాస్తిగా చేయడం వలన వ్యాపారాలు కుంటుబట్టాయి. కోవిడ్ ప్రభావం అంటూ అతిగా ఉన్నతాధికారులు దృష్టి సారించడంతో శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి డిమాండ్ ఎక్కువైంది. మరోవైపు, భక్తుల విజ్ఞప్తిని పట్టించుకోవడం మానేశారు. గతనెల నుండి ఆన్లైన్ రూ మూడువందల టికెట్లు పదిహేనువేలకు పరిమితం అయింది. ఇక చాలా తక్కువగా సాధారణ ఎనిమిదివేలమందికి సర్వదర్శనం అవకాశం ఇచ్చింది, ప్రముఖులు, శ్రీవాణి రుసుం వాటితో కలుపుకున్నా ముప్పైవేల భక్తులు వస్తున్నారు. పదిహేను శాతం మించడంలేదు. ఇకకొండకు పోయి స్వామికి తలనీలాలు, ముడుపులు, కానుకలు ఇద్దామన్నా అలిపిరి తనిఖీ ప్లాజాలో టికెట్లు ఉన్నవారికే ప్రవేశం అని ఆంక్షలు విధిసత్ఉన్ఆరు. వైరస్ నెపంతో క్షేత్రానికి రాకుండా శ్రీవారిని భక్తులను దూరం చేస్తున్నారు. ఒక వైపు కరోనా నిబంధనలు, మరోవైపు టీటీడీ ఆంక్షలులో భక్తుల రద్ది తగ్గిపోయింది. దాంతో కొండనై వ్యాపారాలు చేసుకుంటున్న చిరు వ్యాపారుల బతుకు తెరువు గగనమయింది. టీస్టాళ్లు నూట ఇరవై ఐదు, చిరువ్యాపారాలు ఐదువందల పైగా, టిఫిన్ సెంటర్లు, వెయ్యికి పైగా కాంప్లెక్స్ దుకాణాలు ఉన్నాయి. భక్తుల రాకపోకలు స్వల్పంగా ఉండడంతో వారి కొనుగోలు చాలా తగ్గింది. మరోవైపు తప్పనిసరి భారంగా విధ్యుతు,అద్దెలు చెల్లింపులు మిగిలాయి. వేలం హోటల్ దివాళానేకొండమిద జనతా, డీలక్స్ హోటళ్లు పదకొండు పైగా ఉంది. ఇక అధికారులు సంస్థకు ఆర్జన ఆశించి వేలం హోటల్ కేటాయించారు. జనతా ఐదు రూ లక్షల పైగా డీలక్స్ ఇరవై ఐదు, ముప్పై రూ లక్షల పైగా ఉంది. వివిధ ప్రాంతాల్లో ఉన్న రెస్టారెంటులకు సంచారం అంతంత మాత్రమే నమోదవుతుంది. పనివారికి వేతనాలు, నెల బాడుగ, విద్యుత్, నీరు బిల్లులు సకాలంలో చెల్లించలేకుండా అప్పులు పాలవుతున్నారు.ఇదే బాటలో టిఫిన్ దుకాణాలు నష్టాలు చూస్తున్నాయి. దీంతో ఆయా వ్యాపారుల ప్రశ్నార్థకంగా మారింది.

## ఏవోబీ లో ఎదురు కాల్పులు.. ముగ్గురు మావోయిస్టుల మృతి

విశాఖపట్నం అక్టోబరు 13, (న్యూస్ పల్స్) ఆంధ్రా ఒడిశా సరిహద్దు ప్రాంతం ఏవోబీలో ఎదరు కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ముగ్గురు మావోయిస్టులు చనిపోయారు. ఈ మేరకు ఒడిషా రాష్ట్ర డీజీపీ బుధవారం నాడు ఒక ప్రకటన విడుదల చేసారు. ఈ నెల పదవ తారిఖుల మావోయిస్టుల సంచారం చేస్తున్న సమాచారం పోలీసులకు అందింది. దాంతో స్పెషన్ ఆపరేషన్స్ గ్రూప్, డీవీఎఫ్, ఒడిషా పోలీసులు, సరిహద్దు భద్రతా ధళాలు సంయుక్తంగా గాలింపులు ప్రారంభించాయి. మంగళవారం నాడు పోలీసులకు మావోయిస్టులు తారసపడగానే ఎదురు కాల్పులు జరిగాయి. తరువాత ఆ ప్రాంతాన్ని పోలీసులు జల్లెడ పట్టారు. బుధవారం ఉదయం మూడు మావోయిస్టుల మృతదేహాలను గుర్తించారు. మల్కన్ గిరి జిల్లా సుధకొండకు చెందిన అనిల్ (అనిల్ కిషోర్, ముక సోడి పేర్లతో సెక్రటరిగా పనిచేస్తున్నాడు. అతడి తలపై ఐదులక్షల రివార్డు వుంది. మరో మృతురాలు సోనిగా గుర్తించారు. ఆమె తలపై నాలుగు లక్షల రివార్డు వుంది. మూడవ మృతదేహం చిన్నారావుది గా గుర్తించారు. చిన్నారావు తలపై లక్ష రూపాయల రివార్డు వుంది. ఘటనస్థలంనుంచి భారీ ఎత్తునల అయుధాలు, సామాగ్రి ని స్వాధీనం చేసుకున్నారు.

## కొవ్వూరు పట్టణ పరిధిలో వైఎస్సార్ ఆసరా 2వ విడత రూ. 4 కోట్ల 35 లక్షలు విడుదల

కోవ్వూరు అక్టోబరు 13, (న్యూస్ పల్స్) కొవ్వూరు పురపాలక సంఘం పరిధిలో వైఎస్సార్ ఆసరా పథకం కింద రెండో విడతలో 543 స్వయం సహాయక సంఘంకి చెందిన మహిళలకు రూ.4,35,11,144 లు మేర ప్రయోజనం వారి ఖాతాల్లోకి జమ చెయ్యడం జరిగిందని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి తానేటి వనిత పేర్కొన్నారు. బుధవారం స్థానిక యువరాజ్ ఫంక్షన్ హాల్ లో వైఎస్సార్ ఆసరా 2వ విడత పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మంత్రి పాల్గొన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర చేస్తున్నప్పుడు ఇచ్చిన హామికి కట్టుబడి 4 విడతల్లో రూ.27 వేల కోట్ల రుణాలు మాఫీ చేస్తూ తీసుకున్న నిర్ణయం , ఈ రోజు రెండో విడత సొమ్మును ఖాతాలోకి జమ చేస్తున్నామని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి తానేటి వనిత పేర్కొన్నారు. వైఎస్సార్ ఆసరా ఫేజ్ -ఎఎ కింద కొవ్వూరు నియోజకవర్గంలోని అక్కచెల్లమ్మలకు 2019 ఏప్రిల్ 11 న స్వయం సహాయక సంఘాల మహిళలకు ఉన్న అప్పు రూ.146 కోట్లు ఉందన్నారు. ఆ మొత్తాన్ని 4 విడతల్లో తీర్చుతానని జగనన్న హామీ మేరకు తొలి విడత సొమ్ము 2020 సెప్టెంబర్ 11న జమచేశారు. ఈరోజు రెండో విడతగా రూ.36.53 కోట్లు బ్యాంకు ఖాతాలను జమచేస్తున్నామని తెలిపారు. ఇచ్చిన హామీలను పకడ్బందీగా అమలు చేసేందుకు క్యాలెండర్ రూపొందించి వ్యక్తి దేశంలో నే కాదు, ప్రపంచంలో నే వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఒక్కరే అన్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో కూడా ఆర్థిక ఇబ్బందులకు వేరవక , వెనకడుగు వెయ్యకుండా వాటిని అమలు చేసిన విషయం తెలిసిందే అన్నారు. నవరత్నాలు లో అధిక సంఖ్యలో లబ్ది పొందిన వాళ్ళు మహిళలే అన్నారు. 2వ విడత వైఎస్సార్ ఆసరా కింద జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో ని 9033 ఎస్.హెచ్. జి. సంఘాలకు రూ.298.10 కోట్లు ను వారి వ్యక్తిగత ఖాతాకు జమచేస్తున్నామన్నారు. తొలి విడతగా 8926 గ్రూపులకు రూ.294.85 కోట్లు జమచెయ్యడం జరిగింది. రెండో విడతలో అర్హత కలిగిన మరో 107 గ్రూపులకు రూ.3.25 కోట్లు అదనంగా అందచేసామన్నారు. గత ప్రభుత్వం 2014 డ్వాక్రా రుణాలు చెల్లించవద్దని చెప్పడంతో అప్పటివరకు ఏ, బి , సి గ్రేడుల్లో ఉన్న గ్రూపులు డిఫాల్ట్ గ్రూపులు అయ్యాయి. కొవ్వూరు పట్టణంలోని 149 గ్రూపులు డిఫాల్ట్ అవ్వడం జరిగిందన్నారు. మహిళలు పారిశ్రామిక వేత్తలు గా, విద్యా వంతులుగా తీర్చిదిద్దేందుకు ఒక మేనమామ ల, అన్నగా ఆలోచన చెయ్యడం, అమలు చేస్తున్నారు.సభాధ్యక్షత మునిసిపల్ చైర్ పర్సన్ బావన రత్నకుమారి వహించారు. డ్వాక్రా మహిళలు తాము తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లించి వైఎస్సార్ ఆసరా ద్వారా లబ్ది పొందారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రత్నకుమారి మాట్లాడుతూ, పాదయాత్ర చేస్తున్న సమయంలో జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చడం జరుగుతోంది. మహిళలు ఎవ్వరి మీద ఆధారపడకూడదు అనేదే జగనన్న ఉద్దేశ్యం అన్నారు. బ్యాంకు నుంచి తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లించండి, వాటిని 4 దశల్లో తిరిగి చెల్లిస్తానని ఇచ్చిన హామీ నేడు మన మహిళలకు రెండో విడతగా విడుదల చేశారన్నారు. ఆ మొత్తం సద్వినియోగం చేసుకుని, అభివృద్ధి చెందాలని కోరారు. సంక్షేమ పథకాలను లబ్దిదారుల ఇంటివద్దనే అందించి, వారికి అడుగడుగునా అండగా నిలుస్తున్నామని అన్నారు.ఎంఎెమ్మా పీడీ ఇమాన్యుయేల్ మాట్లాడుతూ, రెండో ఏడాది వైఎస్సార్ ఆసరా కార్యక్రమంను 3 దశల్లో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ప్రభుత్వం 30 పైగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, మహిళా లకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోంది.

### ప్రజల సంక్షేమం జగనన్న ప్రభుత్వ లక్ష్యం .. మంత్రి తానేటి వనిత

## అలరిస్తున్న మంచు అందాలు

విశాఖపట్నం అక్టోబరు 13, (న్యూస్ పల్స్)విశాఖ మన్యంలోని మం చు అందాలు పర్యాటకులను రా.. రమ్మని ఆహ్వానిస్తున్నాయి.మండ లంలోని వంజంగి లోని మంచుకొండ లను తిలకించేందుకు సందర్శకులు వందలాది మంది తరలివచ్చారు. దిం తో విశాఖ మన్యంలో దాగి ఉన్న ప్రకృ తి అందాలను చూసేందుకు పర్యాటకులు క్యూ కడుతున్నారు.పర్యాటకులకు అవసరమైన ఏర్పా ట్లను వంజంగి యువకులు సిద్ధం చేస్తు న్నారు.పర్యాటకులు అక్కడ రాత్రి బస చేసేందుకు అవసరమైన గుడారాలు, ఫైర్ క్యాంఫియన్లకు కట్టెలు వంటివి ఏర్పాట్లు చేస్తున్నారు. మంచు కొండల్లో సందర్శకుల మనసు దోచేందుకు ఉద యం ఐదు గంటల నుంచి 8 గంట ల వరకు వాతావరణం అనుకూలిస్తు న్నది. పర్యాటకులు ముందు రోజు రాత్రే అక్కడకు చేరుకోవడంతో వంజం గి మంచుకొండల్లో పర్యాటకుల రాత్రి బసలు పెరిగాయి.వంజంగి మంచుకొం డలను తిలకించేందుకు రెండు వేల మంది వరకు పర్యాటకులు వచ్చారు. రాత్రికి పాడేరులో బస చేసిన మైదాన ప్రాంత పర్యాటకులు ఉదయాన్నే వం జంగి మంచు కొండల ప్రాంతానికి తరలివెళ్లారు. మంచు, చలివాతావరణం లో పర్యాటకులు సందడి చేశారు.

## పత్తి రైతులను మోసం చేసారు

విజయవాడ అక్టోబరు 13, (న్యూస్ పల్స్)సిసిఐ పత్తి కొనుగోలులో అసలైన పత్తి రైతులకు కాకుండా దళా రులకు డబ్బు లు వెళ్ళాయని, ఆ విధంగా అక్కడ రైతులను మోసం చేశారని టీడీపీ రా ష్ట్ర ప్రధాన కార్య దర్శి,మాజీ మంత్రి దేవినేని ఉమామ హేశ్వరరావు అన్నారు.కృష్ణా, మైలవ రంలో మాట్లాడుతూ రైతు పంట నష్టపరిహారం కింద కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు ఇచ్చే డబ్బులు దళారులపాల వుతోందని చెప్పారు.రైతుకు డబ్బులు చేరకుండా రైతులకు తెలియకుండా జరిగిన ఈ దోపిడీ వ్యవహారంపై ఎమ్మె ల్యే వసంత్ కృష్ణ ప్రసాద్ సమాధానం చెప్పాలని కోరారు.జిల్లా స్థాయిలో అధి కారుల దృష్టికి తీసుకెళ్తామని, రైతుల కు డబ్బులు చెల్లించే వరకు పోరాటం చేస్తామని తెలిపారు.నష్ట పోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించాలని, ఎవరైతే ఈ చర్యలకు పాల్పడ్డారో వాళ్ళందరి పై క్రిమినల్ కేసులు పెట్టాల ని డిమాండ్ చేశారు

## ఐదేళ్ల బాలికపై అత్యాచారం

అనంతపురం అక్టోబరు 13, (న్యూస్ పల్స్)అనంతపురం జిల్లా గుత్తి మండలం జక్కలచెరువు గ్రామం లో ఓ కామాంధుడు ఐదేళ్ల బాలిక పై అత్యాచారానికి పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు జక్కలచెరువు గ్రామానికి చెందిన చరణ్ (19)అనే యువకుడు అయిదేళ్ల బాలికను అత్యాచారం చేశాడు. దీంతో బాధితురాలి బంధువులు బాలికను చికిత్స నిమిత్తం గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు బాలిక అత్యాచారానికి గురైనట్టు నిర్ధారించారు. అనంతరం బాలిక ప్రైవేట్ పార్ట్ బాగా దెబ్బతినడంతో మెరుగైన వైద్యం కోసం అనంతపురం జిల్లా ఆస్పత్రికి తరలించాలని వైద్యులు తెలిపారు . దీంతో బాధితురాలి బంధువులు తో పాటు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిందితుడి ఇంటిపై ఘర్షణగు దిగారు.దీంతో జక్కలచెరువు గ్రామం లో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. అనంతరం బాధితురాలి బంధువులు పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించి నిందితుడిని అదుపులోకి తీసుకొని బాలికకు న్యాయం చేయాలని ఆందోళన చేపట్టారు.దీంతో హుటాహుటిన పోలీసులు లు ఘటనా స్థలానికి చేరుకొని ఇరువర్గాల గొడవలను సద్దుమనచి బాధితురాలు బంధువులకు ఖచ్చితంగా చట్టపరమైన న్యాయం చేస్తామని 24 గంటల లోపు నిందితున్ని అదుపులోకి తీసుకుని తగు చర్యలు చేపడతామని డిఎస్పీ చైతన్య తెలపడంతో భాడితురాలి బంధువుల ఆందోళన విరమించారు.అనంతరం గ్రామంలో పోలీసుల బలగాలను మోహరించి భద్రతా చర్యలు చేపట్టారు. నిందితుడి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు..

## నిలిచిన ఆయిల్ ట్యాంకర్ల రవాణా

విశాఖపట్నం అక్టోబరు 13, (న్యూస్ పల్స్) విశాఖలో ఆయిల్ ట్యాంకర్ల రవాణా నిలిచిపోయింది.వందల సంఖ్యలలో ఆయిల్ ట్యాంకర్ల ఎక్కడికక్కడ స్తంభించిపోవడంతో చమురు ఉత్పత్తిపై ప్రభా వాన్ని చూపించింది.ట్రాఫిక్ సిఐ ఓవర్ యాక్షన్ కారణంగా చమురు సరఫరా చేసే వాహనాలు బంద్ కు పిలుపునిచ్చాయి.దేశంలో ఇప్పుడే విధ్యుత్ కోత కొనసాగుతుంటే ... ట్రాఫి క్ అధికారుల చర్యలతో బంద్ కు పిలుపునిచ్చారు. దింతో గాజువాకలో చమురు రవాణా చేసే ఆయిల్ ట్యాం కర్ల డ్రైవర్లు, యా జమానులు ఆందోళనకు దిగడంతో మల్కాపురం,ఐవోసి, బీపీసీఎల్, హెచ్ పీసీఎల్ కంపెనీల వద్ద 1200 ట్యాంకర్లు వాహనాలు నిలిచిపో యాయి.ఒక్క వాహనం కూడా ముందు కు కదలదు అంటూ నిరసన వ్యక్తం చేస్తున్న డ్రైవ ర్లు ... చమురు సరఫరా చేసే ట్యాంకర్ల పై పోలీసులు ఆకారణంగా చలానా వేస్తున్నారని ఆరోపించా రు.ఆయిల్ ట్యాంకర్ల పై పెట్టిన కేసులు ఉపసం హరించుకునే వరకు ఆయిల్ ట్యాంక ర్లను నడిపేది లేదు అని తేల్చి చెప్పా రు.మల్కాపురం నుండి షీలాన గర్ వరుకు 24 గంటలు ఆయిల్ ట్యాంక ర్లు నడపవచ్చు అని ఆదేశాలున్న నిబంధనాలను పక్కన పెట్టి సిఐ విజయ్ సాగర్ అక్రమా చలాన్లు విధి స్తున్నారు అంటూ ఆరోపిస్తున్నారు. ఒక ఆయిల్ ట్యాంక ర్లకు 2500 రూపా యులు చలానా విధించడం వలన లారీ యజమాను లకు తీవ్ర ఇబ్బందు లు కలిగిస్తున్నారని అన్నారు.పోలీసు లు తమపై కక్ష సాధింపు చర్యగా వ్యవహరిస్తున్నారని యూనియన్ నాయకులు ఆందోళన చేపట్టారు.

## అభివృద్ధి కి నేను ఎప్పుడూ అడ్డుపడలేదు

### మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి

నంద్యాల అక్టోబరు 13, (న్యూస్ పల్స్) నంద్యాల పట్టణంలో బుధవారం నాడు విలేకరుల సమావేశంలో భూమ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ నంద్యాల లో అభివృద్ధి పనులకు నేను ఎప్పుడూ అడ్డుపడలేదని ఆయన అన్నారు. వైయస్ అర్ సీ పీ పార్టీ వారు అనవసరంగా తెలుగుదేశం పార్టీ మీద నిందలు వేయడం మంచిది కాదని హితవు పలికారు. నేను ఒకటిన్నర సంవత్సరం లో నంద్యాల లో ఏమి అభివృద్ధి చేసేనో మీరు ఓస్తే చూపెడతానని ఆయన అన్నారు. మీరు రెండున్నర సంవత్సరాలలో ఏమి అభివృద్ధి చేశారో చూపెట్ట గలరా అని అన్నారు. భూమ నాగిరెడ్డి నంద్యాల పేదల కోసం టిడ్కో గృహాల ను మంజూరు చేయించి పట్టాలు పంపిణీ చేయకుండా అడ్డుకున్నారని అన్నారు . మిమ్మల్ని ప్రజలు పట్టాలు ఎప్పుడు పంచు తారని అడిగితే తెలుగుదేశం పార్టీ వారు కేసు వేశారని తప్పించు కోవడం మీ చేత గాని తనానికి నిదర్శనం అని అన్నారు. కేసు వేచిన వారితో ఇరువరం పొయ్యి విత్ డ్రా చేపిస్తాము మీరు వస్తారా అని అన్నారు. మెడికల్ కాలేజీని మేము ఎప్పుడూ వద్దన లేదని అన్నారు. ఆ ప్రాంతం వంద సంవత్సరాల క్రితం నుంచి రైతులకు ఉపయోగపడు తుందని అటువంటి చోట నిర్మాణం చేయడం మంచిది కాదని అన్నామనీ అంతే గాని వద్దు అనే మాట ఎప్పుడు ఎక్కడ అనలేదని తెలిపారు . నంద్యాల చుట్టుపక్కల ఉన్న గవర్నమెంట్ స్థలం లో నిర్మించ వచ్చు కదా అని అన్నారు. లేదా ప్రైవేటు స్థలంసేకరణ చేయవచ్చు కదా అని ఆయన అన్నారు. చేత కాక పొయేది ప్రతి ఒక్కటీ తెలుగుదేశం పార్టీ అడ్డు పడుతున్న దని అనడం ఫ్యాషన్ గా మారింది అని అన్నారు ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాల ఏర్పాటు చేయాలి

బేతంచర్ల అక్టోబరు 13, (న్యూస్ పల్స్) పట్టణంలో ప్రభుత్వ ఇంటర్, డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ తూర్పు ప్రాంతం జిల్లా ఉపాధ్యక్షుడు యం. మధు శేఖర్ డిమాండ్ చేశారు. స్థానిక పట్టణంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు వన్నూర్ వలి అధ్యక్షతన మండల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలోని ప్రభుత్వ ఇంటర్, డిగ్రీ కళాశాలను వెంటనే ఏర్పాటు చేయాలని విద్యార్థులు ప్రైవేట్ కాలేజీలో వేలకు వేలు ఫీజులు కట్టలేని పరిస్థితిలో ఉన్నారు. గతంలో ఫీజు రీయింబర్స్మెంటు, స్కాలర్షిప్లతో కొంతయినా ఫీజుల భారం తగ్గేది అని ఇప్పుడు అమ్మ ఒడి, విద్యదీవెన వల్ల అనేకమైన షరతులు పెట్టడం వల్ల

**- ఎస్ఎఫ్ ఐ**

విద్యార్థులకు పథకాలు సరిగా అందడం లేదన్నారు. వీటి వల్ల విద్యార్థులకు అధిక ఫీజులు భారం పడుతుందన్నారు. విద్యార్థిని విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితి నెలకొంటుందని వారన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి పట్టణంలో ప్రభుత్వ ఇంటర్ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని వారు కోరారు. లేనిపక్షంలో మండలంలో ఏ అధికారులు వచ్చినా అడ్డుకోవడానికి ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘము సిద్ధంగా ఉన్నాము అన్నారు. ఈ సమావేశంలో భాష, నాగరాజు, మాబు, గిరి, బన్నీ, భరత్ లు పాల్గొన్నారు.

# లక్ష కోట్లతో గతి శక్తి

న్యూఢిల్లీ, అక్టోబరు 13, (న్యూస్ పల్స్)కనెక్టివిటీపరమైన మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన గతి శక్తి?నేషనల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మాస్టర్ ప్లాన్ (ఎన్ఐఎంపీ)ని ప్రధాని నరేంద్ర మోడీ ఆవిష్కరించారు. భారత వర్తక ప్రోత్సాహక సంస్థ కోసం నిర్మించిన నూతన ఎగ్జిబిషన్ కాంప్లెక్స్?లను సైతం ప్రధాని మోడీ బుధవారం ప్రారంభించారు. రూ. 100 లక్షల కోట్లతో ప్రతిష్ఠాత్మకంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. మౌలిక రంగాన్ని సమూలంగా మార్పు చేసి, అన్ని శాఖల మధ్య సమన్వయంతో ఈ గతిశక్తి కార్యక్రమాన్ని రూపొందించేలా కేంద్ర ప్రభుత్వం ప్లాన్ చేసింది. మౌలిక వసతులను సమూలంగా మార్చే శక్తి ఈ కార్యక్రమానికి ఉన్నట్లు కేంద్రం నమ్ముతోంది. పరిశ్రమల్లో ఉత్పాదకత పెరిగేందుకు, స్థానిక తయారీదారులకు తోడ్పాటు అందించేందుకు, పరిశ్రమలో పోటీతత్వం పెంచేందుకు అలాగే భవిష్యత్తులో మరిన్ని ఆర్థిక మండళ్లను తీర్చిదిద్దేందుకు ఇది ఉపయోగపడనుంది. ఇన్‌ఫ్రా కనెక్టివిటీ ప్రాజెక్టుల సమన్వయం కోసం 16 శాఖలు 2024?25 నాటికి పూర్తయ్యే ప్రాజెక్టుల వివరాలను గతిశక్తి డిజిటల్ ప్లాట్‌ఫాంలో అందుబాటులో ఉంచుతాయి. అనుమతుల్లో జాప్యాన్ని నివారించి మౌలిక వసతుల నిర్మాణాన్ని సంపూర్ణంగా, వేగంగా కొనసాగించడానికి గతిశక్తి కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు కేంద్రం పేర్కొంది. ఆగస్టులో స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధాని మోదీ.. గతిశక్తిపై ప్రకటన చేశారు. గతిశక్తితో పాటు భారత వర్తక ప్రోత్సాహక సంస్థ కోసం నిర్మించిన నూతన ఎగ్జిబిషన్ కాంప్లెక్స్?లను సైతం మోదీ ప్రారంభించారు. అంతకుముందు.. ఢిల్లీలోని ప్రగతి మైదాన్?లో నూతన ఎగ్జిబిషన్ కాంప్లెక్స్? నమూనాను సమీక్షించారు ప్రధాని మోడీ. వీటిలో హై రిజల్యూషన్‌తో ఉపగ్రహ చిత్రాలు, మౌలిక సదుపాయాలు, స్థలం, లాజిస్టిక్స్, పాలనాపరమైన సరిహద్దులు మొదలైనవి ఉంటాయి. వివిధ రవాణా సాధనాల మధ్య ప్రస్తుతం సమన్వయం లేదని, వీటిని సమన్వయపర్చే క్రమంలో ఎదురయ్యే అడ్డంకులను గతి శక్తి తొలగించగలదని అధికారులు వివరించారు.

## సైనికుడి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి వనిత

చాగల్లు అక్టోబరు 13, (న్యూస్ పల్స్) దేశ రక్షణ కి సైనికులు తమ ప్రాణాలు కోల్పోతుంటే , ఇక్కడ కొందరు స్వార్థ పరులు కులాలు, మతాలు పేరిట విద్వేషాలు రెచ్చకొడుతున్నారని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి తానేటి వనిత ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఉదయం మార్కొండపాడు లోని రజనీకుమార్ ఇంటి వద్ద ఆయన భౌతిక కాయానికి పూల మాలలు వేసి మంత్రి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ, చాగల్లు మండలం మార్కొండపాడు గ్రామానికి చెందిన జవాన్ మల్లిపూడి రజనీకుమార్ లడక్ లో విధి నిర్వహణలో గుండెపోటు తో మృతి చెందడం దురదృష్టకరమన్నారు. దేశ భద్రత కోసం శరీరం గడ్డకట్టే చలిలో దేశ సేవ చేస్తూ ప్రాణాలు కోల్పోవడం బాధకరమన్నారు. మల్లిపూడి రజనీకుమార్ భార్య జ్యోతి , కుటుంబ సభ్యులని మంత్రి ఓదార్చి మనోధైర్యం ఇచ్చి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మార్కొండపాడు గ్రామంలో బుధవారం ప్రభుత్వ లాంఛనాలతో అంతిమ సంస్కార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.


## శ్రీకాళహస్తి దేవస్థానం తరపున కనక దుర్గమ్మ కు పట్టు వస్త్రాలు సమర్పించిన ఈ.ఓ పేద్ది రాజు

విజయవాడ అక్టోబరు 13, (న్యూస్ పల్స్) ప్రతి సంవత్సరము విజయవాడ శ్రీ కనకదుర్గమ్మ దసరా బ్రహ్మోత్సవంలో శ్రీ కనక దుర్గ అమ్మవారికి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం తరపున పట్టువస్త్రాలు సమర్పించుట ఆనవాయితీ . ఈ నేపథ్యంలో బుధవారము ఉదయం 9:00 గంటలకు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం తరపున విజయవాడ శ్రీ కనకదుర్గ అమ్మవారికి పట్టు వస్త్రాలు ఈ.ఓ పెద్దిరాజు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వేదపండితులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గుడ్ మార్నింగ్ శ్రీకాళహస్తి

చిత్తూరు అక్టోబరు 13, (న్యూస్ పల్స్) శ్రీకాళహస్తి పట్టణంలోన ఆరవ వ వార్డులో ఎమ్మెల్యే మధుసుధన్ రెడ్డి బుధవారం పర్యటించారు. అక్కడి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ప్రజలు తెలియజేసిన సమస్యల పరిష్కారదిశగా ఆదేశాలు జారీచేసి, వెనువెంటనే సమస్యలను పరిష్కరించాలని అధికారులను అయన ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,శ్రీకాళహస్తి పట్టణంలోని 6వార్డు ప్రజలు వారి సమస్యలను తెలియజేశారని, ముఖ్యంగా చిన్న పార్టీ రోడ్డు మరమ్మతులు, ఇంటికి దగ్గరలో కరెంట్ పోల్స్ ఉండడం మరియు త్రాగునీటి కొలయలు సమస్యలు తెలియజేశారు. అలాగే త్వరలోనే 17 కోట్ల రూపాయలతో శివం టు శివం 40 అడుగులరోడ్డు ఏర్పాటు చేసి ప్రజాసమస్యలు తీరుస్తామని తెలియజేశారు.

# ప్రకాశవంతమైన చర్మం కోసం రోజు రోజ్ వాటర్ మరియు గ్లిసరిన్ ఇలా వాడండి



ప్రకాశవంతమైన చర్మ సంరక్షణ పొందడం ఖచ్చితంగా ఒక రాత్రిలో మాత్రమే సాధించగల అద్భుతం కాదు. అందుకే మీరు సరైన చర్మ సంరక్షణా విధానాలను అనుసరించాలి మరియు మీ చర్మానికి సరైన పదార్థాలను ఉపయోగించాలి. గ్లిసరిన్ మరియు రోజ్ వాటర్ మహిళల చర్మ ఆరోగ్యాన్ని పెంచడంలో చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. గ్లిజరిన్ మరియు రోజ్ వాటర్ బ్లీచింగ్, ముఖ్యంగా ముఖం మీద (మీ అలెర్జీ చర్మం కాకపోతే) చాలా ప్రయోజనాన్ని అందిస్తుంది మరియు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. చర్మం మరియు ముఖానికి గ్లిజరిన్ మరియు రోజ్ వాటర్ ఎలా ఉపయోగించాలో దాని గురించి మరింత చదవండి. చర్మాన్ని తేమగా ఉంచుతుంది ఇది చర్మానికి అవరోధం అందిస్తుంది. ట్రాన్స్డెర్మల్ నీటి నష్టం లేదా బాహ్యచర్మం ద్వారా శరీరం కోల్పోయిన నీరు) మీ చర్మం యొక్క సాధారణ పనితీరును ప్రతిబింబించే ఒక ముఖ్యమైన అంశం. గ్లిజరిన్ ని క్రమం తప్పకుండా వాడటం వల్ల ని నివారించవచ్చు మరియు చర్మాన్ని తేమగా ఉంచుతుందని ఒక అధ్యయనం చూపించింది. 2. చర్మం పొడిబారడం తగ్గిస్తుంది మీ చర్మం నిర్జలీకరణమైతే మరియు అటోపిక్ చర్మశోథతో సమస్య ఉంటే, మీ చర్మం ఖచ్చితంగా గ్లిజరిన్ ను ఇష్టపడుతుంది. ఇప్పటికే చెప్పినట్లుగా, గ్లిసరిన్ ఒక హేమెక్టాంట్, ఇది వాతావరణంలో తేమను ఆకర్షిస్తుంది మరియు చర్మాన్ని పొడిగా ఉంచడానికి సహాయపడుతుంది. 3. స్కిన్ ఎలాసిటి పెంచుతుంది మనిషి చర్మం తక్కువ పారగమ్యంగా ఉంటుంది. అంటే విదేశీ పదార్థాలు చర్మ పొరలోకి చొచ్చుకుపోయి చొరబడగలవు. కొన్ని చర్మ సంరక్షణ ఉత్పత్తులు మీ చర్మంపై అదే కారణంతో పనిచేయవు. గ్లిసరాల్ (వాణిజ్యపరంగా గ్లిజరిన్ అని పిలుస్తారు) చర్మ ప్రాప్తి అవకాశాలను పెంచడానికి సహాయపడుతుంది. రోజ్ వాటర్ వల్ల చర్మానికి కలిగే ప్రయోజనాలు: 1. చర్మం సున్నితమైనది మీకు పొడి లేదా వృద్ధాప్య చర్మం ఉంటే, రోజ్ వాటర్ మీ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది యాంటీ ఏజింగ్ లక్షణాలను కలిగి ఉంటుంది మరియు దీనిని క్రమం తప్పకుండా ఉపయోగించడం వల్ల మీ చర్మం ఈ సమస్య నుండి బయటపడవచ్చు. ఇది మీ చర్మం యొక్క శ్వాస ప్రక్రియకు సహాయపడుతుంది మరియు చర్మం పొరను ఆప్టిమైజ్ చేస్తుంది మరియు చర్మం ఎరుపును నివారిస్తుంది. 2. ఇది మంట ప్రభావాలను నివారించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది గులాబీ పువ్వులలో టానిన్లు, ఆంథోసైనిన్లు మరియు ముఖ్యమైన నూనెలు ఉంటాయి. గులాబీ యొక్క ఈ రసం శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంది మరియు ఫైబ్రోబ్లాస్ట్ కణాలను రక్షించగలదు. (ఈ కణాలు కొల్లాజెన్ సంశ్లేషణకు కారణమైన కణాలు. ఇవి చర్మ నష్టం) 3. చర్మానికి రోజ్ వాటర్ అప్లై చేయడం వల్ల మీ చర్మానికి రోజ్ వాటర్ అప్లై చేయడం వల్ల చర్మం ప్రశాంతంగా ఉంటుంది మరియు మీకు చల్లగా ఉంటుంది. ఇది మీ చర్మానికి హైడ్రేటింగ్ ప్రభావాన్ని కలిగి ఉంటుంది, ముఖ్యంగా ఇది మీ చర్మానికి రోజంతా సౌకర్యవంతమైన అనుభూతిని ఇవ్వడానికి సహాయపడుతుంది. మీ చర్మంపై సూర్యకిరణాల దుష్ప్రభావాలను నివారించడంలో ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. రోజ్ వాటర్‌లో ఇతర రసాయనాలు మార్కెట్‌లో లభిస్తాయి, ఇవి మీ చర్మానికి హానికరం. కాబట్టి మీరు ఇంట్లో గులాబీ రసం తయారు చేయగలిగినంత గులాబీ రేకులను ఉపయోగించడం మరియు రోజ్ వాటర్ ను ఉపయోగించడం ద్వారా మీ చర్మానికి మంచి ఫలితాలను పొందవచ్చు. ఈ రెండు పదార్థాలు మీ చర్మాన్ని ఎలా ప్రభావితం చేస్తాయో ఇప్పుడు చూద్దాం. కాబట్టి దీన్ని ఎలా ఉపయోగించాలి? గ్లిజరిన్ మరియు రోజ్ వాటర్ ఉపయోగించి ముఖంలో ఎలా చైతన్యం నింపాలో మేము మీకు కొంత సమాచారం ఇస్తున్నాము. ముఖంలో గ్లిజరిన్ మరియు రోజ్ వాటర్ ఎలా ఉపయోగించాలి? గమనిక: మీ చర్మంలోకి నేరుగా గ్లిసరిన్ వాడటం మానుకోండి. రోజ్ వాటర్ ద్రావణాన్ని ఎల్లప్పుడూ వాడండి. మీరు దీన్ని నేరుగా ఉపయోగిస్తే, ఇది కొన్ని దుష్ప్రభావాలను కలిగిస్తుంది మరియు గ్లిజరిన్ మీ చర్మాన్ని డ్రైగా మార్చుతుంది. 1. రోజ్ వాటర్ మరియు గ్లిసరిన్ టోనర్ కావల్సినవి 4 టేబుల్ స్పూన్లు రోజ్ వాటర్ 2 టేబుల్ స్పూన్లు గ్లిజరిన్ వెంటిలేషన్ చేయలేని స్ప్రే బాటిల్ విధానం: రెండు వస్తువులను స్ప్రే బాటిల్‌లో కలపండి. బాగా కలపడానికి సరిగ్గా కదిలించండి ముఖం పొడిగా ఉన్నప్పుడు ఈ మిశ్రమాన్ని ముఖం మీద చిలకరించండి లేదా స్ప్రే చేయాలి. 2. రోజ్ వాటర్ మరియు గ్లిసరన్ మిక్స్ మేకప్ సెట్టింగ్ స్ప్రే కావల్సినవి 4 టేబుల్ స్పూన్లు గ్లిజరిన్ 6 టేబుల్ స్పూన్లు రోజ్ వాటర్ 2 టేబుల్ స్పూన్లు హాజెల్వా టేబుల్ స్పూన్ టీ ట్రీ ఆయిల్ (అవసరం అయితే) స్ప్రే బాటిల్ విధానం: ఒక గరాటు ఉపయోగించి అన్ని పదార్థాలను స్ప్రే బాటిల్‌లో ఉంచండి. సున్నితంగా కదిలించండి. క్యాప్ ను మార్చండి మరియు మీ చేతుల మధ్య బాటిల్ ఉంచండి మరియు పదార్థాలను శాంతముగా కదిలించండి (చాలా గట్టిగా కదిలించవద్దు) మెల్లగా కదిలించి ముఖం మీద స్ప్రే చేయాలి. ఇది ఎలా సహాయపడుతుంది? చర్మంలో మంట మరియు మొటిమలతో పోరాడే యాంటీ బాక్టీరియల్ లక్షణాలు విట్స్ హాజెల్ లో కనిపిస్తాయి. టీ ట్రీ ఆయిల్ మీ చర్మాన్ని బ్యాక్టీరియా, వైరస్లు మరియు ఇతర తెగుళ్ళ నుండి రక్షిస్తుంది, అలాగే మీ చర్మానికి శీతలీకరణ అనుభూతిని అందిస్తుంది. 3. రోజ్ వాటర్ మరియు గ్లిసరిన్ ఫేషియల్ ప్రక్షాళన కావల్సినవి 1వా కప్పు రోజ్ వాటర్ 2 టేబుల్ స్పూన్లు సువాసన లేని కాస్టిల్ సబ్బు 1 టేబుల్ స్పూన్ గ్లిజరిన్ 1 టేబుల్ స్పూన్ విటమిన్ ఇ ఆయిల్ గాలితో లేని 1 గాజు కూజా విధానం: అన్ని పదార్థాలను ఒక గిన్నెలో ఉంచండి. ప్రతిదీ సరిగ్గా కలిసే వరకు కొన్ని సెకన్ల పాటు బాగా కదిలించండి. ప్రతిదీ ఒక గాజు కూజాలో ఉంచండి. ప్రతిరోజూ మీ ముఖాన్ని కడగడానికి ఈ మిశ్రమాన్ని ఉపయోగించండి. ఇది మీకు ఎలా సహాయపడుతుంది? కాస్టిల్ సబ్బు మీ చర్మంపై సున్నితంగా ఉంటుంది మరియు మొటిమలను నివారించడంలో సహాయపడుతుంది. విటమిన్ ఇ చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ దెబ్బతినకుండా కాపాడుతుంది మరియు కంటి చుట్టూ ఉన్న నల్లటి వలయాలను రక్షించడానికి సహాయపడుతుంది. 4. రోజ్ వాటర్ మరియు గ్లిసరిన్ మిక్స్ ఫేషియల్ మాస్క్ వల్సినవి 1 టేబుల్ స్పూన్ గ్లిజరిన్ 1 టేబుల్ స్పూన్ రోజ్ వాటర్ నీటి సీరం యొక్క 2-3 చుక్కలు (మీకు ఇష్టమైన సీరం ఎంచుకోండి) 1 త్రోయబుల్ కాటన్ షీట్ మాస్క్ విధానం: అన్ని పదార్థాలను ఒక గిన్నెలో వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని కాటన్ షీట్ మాస్క్‌లో ముంచండి. దీన్ని మీ ముఖానికి అప్లై చేసి 20 నిమిషాలు అలాగే ఉంచండి. ఇది ఎలా సహాయపడుతుంది

## రకుల్ కార్తీక మాసం కోసం వెయిటింగ్!


ఢిల్లీ బ్యూటీ రకుల్ ప్రీత్ సింగ్ కొత్త పెళ్లికూతురు అవుతోంది. బాలీవుడ్ నిర్మాత-నటుడు జాకీ భగ్నాని ప్రేమలో ఉన్నానని ఇటీవల అధికారికంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. రకుల్ మొత్తం కెరీర్ లో పెద్దగా రూమర్లకు ఆస్కారం లేకున్నా.. ఆ ఒక్క విషయంలో ఎక్కడో చిన్న వెలితి కనిపించేది. తాజాగా యువహీరో జాకీ ప్రేమతో అన్ని సెట్ అయినట్లే కనిపిస్తోంది. ముందుంది అసలైన ఘట్టం. దానికి ముందే బోలెడంత ప్రిపరేషన్ కి రకుల్ రెడీ అవుతోంది. చేతిలో ఉన్న సినిమాలన్నింటిని చకచకా పూర్తి చేసి ఫ్రీ అయిపోవాలని రకుల్ ప్లాన్ చేస్తోంది. దీనిలో భాగంగా దర్శక నిర్మాతల్ని తన పాత్ర షూటింగ్ ని వీలైనంత త్వరగా పూర్తి చేయమని రెక్వెస్ట్ చేస్తోందిట. ప్రస్తుతం తెలుగులో పెద్దగా సినిమాలు చేయనప్పటికీ బాలీవుడ్ లో కొంచెం బిజీగానే ఉంది.

# భామలు నల్లకోటు ధరించి రఫ్ఫాడించేస్తారట



వెండితెర పై అందాల ఆరబోతలోనే కాదు.. నటనకు ఆస్కారం ఉన్న పాత్రల్లోనూ నేటితరం నాయికలు సత్తా చాటుతున్నారు. అవసరమైతే శివంగిలా మారిపోయి సీరియస్ పాత్రలను చేస్తున్నారు. పాత్రను బట్టి స్వరూపాన్ని మార్చుకుంటున్నారు. అగ్ర హీరోయిన్లు ఇప్పటికే లేడీ ఓరియేంటేడ్ చిత్రాల్లో రాణిస్తోన్న సంగతి తెలిసిందే. ఓవైపు సోలో భామలుగా రాణిస్తూనే అవసరం మేర అవకాశం దక్కితే లేడీ ఓరియెంటెడ్ కథల్లో తమదైన షో చూపించేస్తున్నారు. తాజాగా హాట్ గాళ్స్ రాశీఖన్నా.. అను ఇమ్మాన్యుయేల్ తదుపరి చిత్రాల్లో కీలక పాత్రలు.. నటనకు ఆస్కారం ఉన్న రోల్స్ ని పోషిస్తున్నట్లు తెలుస్తోంది. మ్యాచోస్టార్ గోపీచంద్ కథానాయకుడిగా మారుతి దర్శకత్వంలో 'పక్కా కమర్షియల్' తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఇందులో రాశీఖన్నా హీరోయిన్ గా నటిస్తోంది. పాత్ర డిమాండ్ మేరకు ఈ బ్యూటీ నల్లకోటు వేసుకుని లాయర్ గా కోర్టులో వాదించే పాత్రను పోషిస్తోందిట. పాత్ర కాస్త ఫన్నీగా సాగుతుందని సమాచారం. అలాగే శర్వానంద్-సిద్ధార్థ్ హీరోలుగా నటిస్తున్న 'మహా సముద్రంలో' అను ఇమ్మాన్యుయేల్ కూడా లాయర్ పాత్రలోనే కనిపించనుందిట. సినిమాలో ఆ పాత్ర చాలా కీలకమని యూనిట్ చెబుతోంది. అనూ కెరీర్ లో ఇప్పటివరకూ చేయని ఛాలెంజింగ్ రోల్ ఇది. తనలోని సిసలైన నటిని బయటకు తెచ్చే పాత్ర ఇదని యూనిట్ భావిస్తోంది. ఈ పాత్ర చాలా సీరియస్ గానే సాగుతుందిట. మరి ఇద్దరు భామలు నల్లకోటు ధరించి ఏ రేంజ్ లో దూకుడు చూపిస్తారో చూద్దాం.

# 'గాడ్ ఫాదర్' కోసం అమెరికన్ పాప్ సింగర్..?





మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో "గాడ్ ఫాదర్" అనే పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. మోహన్ రాజా ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఇది మలయాళ బ్లాక్ బస్టర్ 'లూసిఫర్' చిత్రానికి అధికారిక తెలుగు రీమేక్. ఒరిజినల్ వెర్షన్ లోని ప్లాట్ ను మాత్రమే తీసుకొని చిరు ఇమేజ్ కు తగినట్లుగా స్క్రిప్ట్ లో మార్పులు చేర్పులు చేశారు. ఇది మెగాస్టార్ నుంచి ఫ్యాన్స్ కోరుకునే హై ఇంటెన్స్ యాక్షన్ డ్రామా అని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. అయితే దీనికి మరిన్ని హంగులు జోడించి 'భారీ' సినిమాగా చేయాలని చూస్తున్నారని తెలుస్తోందితాజాగా సోషల్ మీడియాలో వినిపిస్తున్న బజ్ ప్రకారం 'గాడ్ ఫాదర్' సినిమాలో బ్రిట్నీ స్పియర్ చేత ఓ పాట పాడించాలనే ప్రయత్నం చేస్తున్నారట. చిరు సూచన మేరకు మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ఎస్ థమన్ ఓ సాంగ్ కోసం బ్రిట్నీ ని దింపే ప్రయత్నం చేస్తున్నారట. బ్రిట్నీ స్పియర్స్ గురించి పాప్ సాంగ్స్ వినేవారికి సుపరిచితమే. ఆమె ప్రముఖ అమెరికన్ సింగర్.. సాంగ్ రైటర్.. డ్యాన్సర్ కూడా. తన ఆట పాటలతో ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది అభిమానులను సంపాదించుకుంది.'బ్రిట్నీ స్పియర్స్ ను ప్రింట్ తీసినట్లుగా వుందిరో ఈ సుందరి..' అంటూ 'జల్సా' సినిమాలో ఓ సాంగ్ కూడా ఉంది. అంత పాపులర్ పాప్ సింగర్ తో ఇప్పుడు 'గాడ్ ఫాదర్' కోసం పాట పాడించాలని చూస్తున్నారట. ఇదే కనుక సాధ్యమైతే ఈ సినిమాకు వచ్చే క్రేజ్ మరో స్థాయిలో ఉంటుందని చెప్పవచ్చు. ఇప్పటికే ఈ సినిమాలో కీలకమైన పాత్ర కోసం బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ ను తీసుకొస్తున్నారని తెలుస్తోంది. పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ చేసే ప్లాన్ తోనే మేకర్స్ భారీ ప్లాన్స్ చేస్తున్నట్లు సమాచారం. కొణిదెల సురేఖ సమర్పణలో కొణిదెల ప్రొడక్షన్స్ - సూపర్ గుడ్ ఫిలిమ్స్ బ్యానర్స్ పై 'గాడ్ ఫాదర్' సినిమా రూపొందుతోంది. ఆర్బీ చౌదరి - ఎన్వీ ప్రసాద్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. నిరవ్ షా ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ అందిస్తుండగా.. సురేశ్ సెల్వరాజన్ ఆర్ట్ డైరెక్టర్ గా వర్క్ చేస్తున్నారు.

# అన్నాత్తే తెలుగు రైట్స్ ఇది పరిస్థితి

తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా శివ దర్శకత్వంలో రూపొందిన అన్నాత్తే సినిమా విడుదలకు సిద్దంగా ఉంది. కరోనా వల్ల ఆలస్యం అయిన ఈ సినిమాను నవంబర్ 4న విడుదల చేయబోతున్నట్లుగా ఇప్పటికే ప్రకటించారు. రజినీకాంత్ సినిమా అంటే తెలుగు మార్కెట్ లో మంచి రేటు పలికేది. కాని ఇప్పుడు గతంలో మాదిరిగా టాలీవుడ్ లో రజినీకాంత్ సినిమాలకు క్రేజ్ తగ్గింది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. అవి నిజమే అన్నట్లుగా అన్నాత్తే సినిమా తెలుగు డబ్బింగ్ రైట్స్ 12 కోట్లకు అమ్ముడు పోయినట్లుగా సమాచారం అందుతోంది. తెలుగు లో అన్నాత్తేను అదే టైటిల్ తో విడుదల చేయబోతున్నట్లుగా తెలుస్తోంది. అన్నాత్తే సినిమాకు తమిళంలో మంచి క్రేజ్ ఉంది. కాని తెలుగు లో మాత్రం అన్నాత్తే గురించిన బజ్ భారీ రేంజ్ లో కనిపించడం లేదు. అయినా కూడా ఈ స్థాయిలో రేటు పలకడం గొప్ప విషయం అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు అంటున్నారు. ప్రస్తుతం సినిమాకు సంబంధించిన చివరి దశ వర్క్ జరుగుతోంది. ఇదే సమయంలో అన్నాత్తే సినిమా ప్రమోషన్ కార్యక్రమాలు కూడా మొదలు పెట్టారు. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం తెలుగు లో ఈ సినిమాను టాలీవుడ్ లో పెద్ద సినిమాల రేంజ్ లో విడుదల చేసేందుకు గాను ప్రయత్నాలు జరుగుతున్నాయి. బాలయ్య నటిస్తున్న అఖండ సినిమాతో పాటు తెలుగు నుండి మరి కొన్ని చిన్న సినిమాలు కూడా అదే వారంలో విడుదల అయ్యే అవకాశం ఉందని అంటున్నారు. వాటితో అన్నాత్తే సినిమా పోటీ పడాల్సి ఉంటుంది. కరోనా నేపథ్యంలో థియేటర్ల వ్యవస్థ చాలా నష్టాల పాలు అయ్యింది. బయ్యర్లు కూడా గతంలో మాదిరిగా భారీ మొత్తాన్ని పెట్టి సినిమాలను కొనుగోలు చేసేందుకు కాస్త వెనకడుగు వేస్తున్నారు. అలాంటి అన్నాత్తే సినిమాను ఈ మొత్తంకు కొనుగోలు చేయడం సినిమాపై బయ్యర్లకు చాలా నమ్మకం అంటున్నారు. కీర్తి సురేష్.. నయన్ ఇంకా ప్రముఖులు అన్నాత్తేలో నటించారు. ఆ సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంటుందా అనేది చూడాలి.



# ఫాస్టెస్ట్ డబుల్ సెంచరీ.. ఆస్ట్రేలియా క్రికెటర్ సరికొత్త రికార్డు



లిస్ట్-ఏ క్రికెట్‌లో ఆస్ట్రేలియా ఆటగాడు ట్రేవీస్ హెడ్ తన పేరిట సరికొత్త రికార్డును లిఖించుకున్నాడు. ఆస్ట్రేలియా డొమాస్టిక్ వన్డే కప్‌లో భాగంగా క్వీన్స్‌లాండ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో కేవలం 114 బంతుల్లో హెడ్.. డబుల్ సెంచరీ సాధించాడు. దీంతో లిస్ట్-ఏ క్రికెట్‌లో ఫాస్టెస్ట్ డబుల్ సెంచరీ చేసిన తొలి ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. ఈ మ్యాచ్‌లో 127 బంతుల్లో 28 ఫోర్లు, 8 సిక్సలతో 230 పరుగులు సాధించాడు. లిస్ట్- ఏ క్రికెట్‌లో రెండు సార్లు డబుల్ సెంచరీ సాధించిన మూడో ఆటగాడిగా హెడ్ మరో ఘనత సాధించాడు. కాగా ఆస్ట్రేలియా లిస్ట్- ఏ క్రికెట్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన రెండో ఆటగాడిగా హెడ్ రికార్డులకెక్కాడు. మార్ష్ కప్‌లో 257 పరుగులు చేసిన డీ ఆర్సీ షార్ట్ అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన ఆటగాడిగా ఉన్నాడు. అయితే వన్డే క్రికెట్‌లో మూడు డబుల్ సెంచరీలు సాధించిన ఏకైక క్రికెటర్‌గా రోహిత్ శర్మ ఉన్నాడు. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. వర్షం కారణంగా 48 ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన సౌత్ ఆస్ట్రేలియా 392 పరుగుల భారీ లక్ష్యాన్ని క్వీన్స్‌లాండ్ ముందట ఉంచింది. 392 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన క్వీన్స్‌లాండ్ 40 ఓవర్లలో 312 పరుగులకే ఆలౌటైంది.

## కోహ్లి వద్ద అన్ని అస్త్రశస్త్రాలు ఉన్నాయి.. కానీ

దాయాది జట్లు టీమిండియా- పాకిస్తాన్ టీ20 వరల్డ్‌కప్ టోర్నీలో తలపడబోయే రోజు కోసం క్రీడాభిమానులు సహా విశ్లేషకులు, మాజీలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రతీ ఐసీసీ ఈవెంట్‌లో వలె ఈసారి కూడా పాక్‌పై మెన్ ఇన్ బ్లూ విజయపరంపర కొనసగుతుందా? లేదంటే మెన్ ఇన్ గ్రీన్ తమ అపజయాల పర్వానికి అడ్డుకట్ట వేయగలుగుతుందా? అన్న విషయాల గురించి జోరుగా చర్చలు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో దక్షిణాఫ్రికా మాజీ ఆల్‌రౌండర్, అఫ్గనిస్తాన్ కోచ్ లాన్స్ క్లూసెనర్ అక్టోబరు 24 నాటి మ్యాచ్ ఫలితం గురించి తన అభిప్రాయం పంచుకున్నాడు. పాకిస్తాన్‌ను ఓడించేందుకు కోహ్లి సేన అస్త్రశస్త్రాలతో సిద్ధంగా ఉందని.. అయితే, తమదైన రోజున పాక్ చెలరేగి ఆడుతుందనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నాడు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**